




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 63, పేజీలు - 08

బుధవారం, ఆగష్టు 6, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD








## 24 గంటల్లో సుంకాలు పెంచుతా

### - భారత్ కు మరోసారి ట్రంప్ వార్నింగ్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న కారణంగా, భారత్‌పై విధిస్తున్న సుంకాలను వచ్చే 24 గంటల్లో మరింత పెంచబోతున్నట్లు ఆయన మంగళవారం ప్రకటించారు. ఇప్పటికే ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించినప్పటికీ, ఆ రేటును మరింత పెంచుతానని స్పష్టం చేయడం ఇరు దేశాల మధ్య వాణిజ్య

2లో..

## అసలైన భారతీయుడెవరో న్యాయమూర్తులు నిర్ణయించరు

### - రాహుల్ పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో స్పందన



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఎవరు నిజమైన భారతీయుడో, ఎవరు కాదో న్యాయమూర్తులు నిర్ణయించరని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా స్పష్టం చేశారు. తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె మంగళవారం

2లో..

## సీజ్‌ఫైర్ ఉల్లంఘించిన పాకిస్థాన్

### - పూంచ్ సెక్టార్‌లో భారత పోస్ట్‌లపై కాల్పులు



శ్రీనగర్ (ప్రశ్న న్యూస్) సరిహద్దుల్లో దాయాది పాకిస్తాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ సైనికులు మంగళవారం సాయంత్రం కవ్వింపులకు దిగారు. భారత సైనిక పోస్ట్‌లపై పాక్ రేంజర్లు కాల్పులకు పాల్పడ్డారు. దీంతో అప్రమత్తమైన భారత

2లో..

# కోమటిరెడ్డి బ్రదర్స్ పాలిటిక్స్

### - తమ్ముడి విమర్శలు, అన్న ప్రశంసలు - రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన వెంకట్‌రెడ్డి





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామాలు కొనసాగుతున్నాయి. ఎప్పుడూ తమ వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే కోమటిరెడ్డి రెడ్డి బ్రదర్స్ ఇప్పుడు మరోసారి హెడ్‌లైన్స్‌లో నిలిచారు. మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలంగాణ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసల్లో ముంచెత్తుతుండగా మంత్రి పదవి ఆశించి భంగపడ్డ రాజ్‌గోపాల్ రెడ్డి మాత్రం ధిక్కార స్వరం వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వ్యవహారం మరోసారి రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తాజాగా మంత్రి పదవిపై రాజ్‌గోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అన్న వెంకట్‌రెడ్డి స్పందించారు. ఎవరికి మంత్రి పదవి ఇవ్వాలి అనేది పార్టీ నిర్ణయమని స్పష్టం చేశారు. పార్టీలో మంత్రి పదవులు ఎవరికి దక్కుతాయి అనే విషయంలో హైకమాండ్, ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకుంటారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వివరించారు. తన సోదరుడికి మంత్రి పదవి ఇచ్చే స్థాయిలో తాను లేనని స్పష్టం చేశారు. అయితే రాజ్‌గోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని కేంద్ర పెద్దలు మాట ఇచ్చిన విషయం తనకు తెలియదని వెల్లడించారు. తాను మొదటి నుంచి ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని తేల్చి చెప్పారు. కేబినెట్‌లో తాను ఒక సీనియర్ మంత్రిని మాత్రమేనని అయితే మంత్రి పదవి కావాలని తాను ఎప్పుడూ ఢిల్లీకి వెళ్లలేదంటూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే 2 నెలల్లో ఢిల్లీలోని తెలంగాణ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలవనున్నట్లు వెంకట్‌రెడ్డి తెలిపారు. తెలంగాణను కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారని వాటన్నింటినీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చక్కదిద్దుకుంటూ వెళ్తున్నారని వెల్లడించారు. అయితే అంతకుముందు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి మంత్రి పదవి విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను మునుగోడు నుంచి కాకుండా ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తే మంత్రి పదవి వచ్చేదని చెప్పారు. కానీ తన మునుగోడు నియోజకవర్గ ప్రజల కోసమే అక్కడి నుంచి పోటీ చేసినట్లు స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి ఇస్తే అది ప్రజల కోసమే ఉపయోగపడుతుందని తెలిపారు. పైరవీలు చేస్తూ మంత్రి పదవి దక్కించుకుని ఆ పదవిని అడ్డం పెట్టుకుని దోచుకునేవాడిని కాదని తేల్చి చెప్పారు. మంత్రి పదవి కావాలా మునుగోడు ప్రజలు కావాలా అంటే తనకు మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానని స్పష్టం చేశారు. తాను కాంగ్రెస్ చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చారని, తాను పదవులను అడ్డం పెట్టుకుని సంపాదించేవాడిని కాదని కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి తేల్చి చెప్పారు. తన స్వార్థం కోసం మంత్రి పదవి ఇవ్వాలని అడగడం లేదని తాను మంత్రిని అయితే మంచి

2లో..

## ఎన్డీఏ భేటీలో పలు తీర్మానాలు

### - అమెరికాతో ఉద్రిక్తతల వేళ తేల్చేసిన కేంద్రం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత్ పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న వైఖరి వల్ల ఈ రెండు దేశాల మధ్య సత్సంబంధాలు సన్నగిల్లుతూ వస్తోన్నాయి, కొంతకాలంగా ఇష్టారాజ్యంగా భారత్ పై టారిఫ్ ను విధించడం వరకే పరిమితం కావట్లేదాయన. రష్యాతో వ్యాపారాలు చేయొద్దంటూ ఆర్డర్లు వేస్తోన్నారు. దీనికి భారత్ అంతే ఘాటుగా సమాధానం ఇచ్చింది. తాము మాత్రమే రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగించట్లేదని, స్వయంగా అమెరికా సహా పలు యూరోపియన్ యూనియన్ సభ్య దేశాలు సైతం అదే పని చేస్తోన్నాయని తెలిపింది. ఇందులో జోక్యం తగదని సుతిమెత్తగా హెచ్చరించింది. ఈ పరిణామాల మధ్య కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ దేశ రాజధానిలో సమావేశమైంది. అమెరికాతో

2లో..

## కాళేశ్వరం ప్రాజెక్టుకు పర్మిషన్ ఇచ్చింది కేంద్రమే

### బ్యారేజీలపై హరీష్ రావు వాస్తవాలు

**హైదరాబాద్** కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక నిజమైతే తెలంగాణ ప్రభుత్వం తప్పుపడుతున్న బీఆర్ఎస్ నేతలను కాదని, కేంద్ర ప్రభుత్వాన్ని అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం అని కేంద్ర వాటర్ కమిషన్, ఇంజినీర్లను తప్పుపట్టినట్లేనని స్పష్టం

2లో..



## ఉత్తర కాశీలో జలప్రళయం

2లో..


- ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వరదలు
- ఒక్కసారిగా కొండలపై నుంచి ఉప్పొంగిన ఖీర్ గంగా
- రెండు గ్రామాల్లోని 60 మందికిపైగా గల్లంతు



## ఆగస్టు 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'పీ4' కార్యక్రమం అమలు

- పీ4 కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- 2029 నాటికి జీరో పావర్టీ సాధించడమే ప్రధాన లక్ష్యం
- 'మార్గదర్శులు' స్వచ్ఛందంగా 'బంగారు కుటుంబాలకు' సాయం
- పేద వృద్ధురాలికి అండగా నిలిచిన పారిశుద్ధ్య కార్మికురాలికి సీఎం ప్రశంస

2లో..




## కూటమి పాలనలో అవినీతి పేట్రేగింది

### - అరెస్టుపై జగన్ కీలక వ్యాఖ్యలు

- ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం
- అధికార దుర్వినియోగంపై న్యాయవాదులు పోరాడాలని పిలుపు
- త్వరలో ప్రత్యేక మొబైల్ యాప్ తీసుకువస్తామన్న జగన్



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో ఇప్పుడు ఎక్కడ చూసినా మద్యం స్కాంపై తీవ్ర చర్చ జరుగుతోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిందని చెప్తున్న మద్యం స్కాంపై సిట్ దర్యాప్తు జరుపుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే పలువురు కీలక నిందితుల్ని అరెస్టులు కూడా చేసింది. ఇదే స్కాంలో జగన్ ను కూడా అరెస్టు చేస్తారని ప్రభుత్వం సంకేతాలు ఇస్తోంది. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైసీపీ నేతల్ని టార్గెట్ చేస్తూ పలు కేసులు నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో అరెస్టు, జైలుకు పంపడంపై జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం జరిగిన ఉమ్మడి కృష్ణా, గుంటూరు

2లో..

## 8న తేదీన సిట్ ఎదుటకు బండి సంజయ్

### - ఇతర సాక్ష్యాలూ సమర్పించే అవకాశం



**హైదరాబాద్** (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ ఎనిమిదో తేదీన సిట్ ఎదుట హాజరు కానున్నారు. గతంలోనే ఆయనకు సిట్ నోటీసులు ఇచ్చింది. బాధితుడిగా వచ్చి వాంగ్మూలం ఇవ్వాలని కోరింది. అయితే అప్పట్లో తీరిక లేకుండా ఉండటంతో తర్వాత వస్తానని సమాచారం ఇచ్చారు. తాజాగా ఎనిమిదో తేదీన వస్తానని పోలీసులకు లేఖ రాశారు. అదే రోజు సంజయ్ తోపాటు సిట్ విచారణకు సంజయ్ వ్యక్తిగత సిబ్బంది కూడా హాజరవుతారు. ఫోన్ ట్యాపింగ్ పై కేంద్ర నిఘావర్గాల ద్వారా కీలక సమాచారం, ఆధారాలు

2లో..

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో కీలక పరిణామం

### - డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాల్లో కోట్ల నగదు గుర్తింపు




**హైదరాబాద్** (ప్రశ్న న్యూస్) సరోగసి పేరుతో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ చేసిన మోసాల చిట్టా ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. త్జాజాగా మరో ఐదుగురు బాధితులను సరోగసి పేరుతో మోసం చేసి గట్టిగానే వసూలు చేశారని తేలింది. తెలుగు రాష్ట్రాలలోనే కాదు, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలతో పాటు ఎన్ ఆర్ ఐలను సైతం నిండా ముంచేశారని తాజాగా బయటపడింది. ఇదిలా ఉంటే నమ్రతా బ్యాంక్ ఖాతాలతోపాటు, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్

2లో..

## సైబర్ వలలో భారతీయులు

3లో..

### - ఒక్క ఏడాదిలోనే రూ.23 వేల కోట్ల మోసాలు



## పేపర్ బ్యాలెట్లతోనే ఎన్నికలు నిర్వహించాలి

### - ఈసీకి స్పష్టం చేసిన కేటీఆర్




**న్యూఢిల్లీ / హైదరాబాద్** (ప్రశ్న న్యూస్) ఈవీఎంలపై ప్రజలకు అనుమానాలు ఉన్నాయి. తిరిగి పేపర్ బ్యాలెట్ తోనే దేశంలో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ ను బీఆర్ఎస్ పక్షాన కోరామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తాము వేసిన వారికి ఓటు పోవడం లేదన్న అనుమానం ప్రజలకు వస్తే

2లో..

# 24 గంటల్లో సుంకాలు పెంచుతా

ఉద్రిక్తతలను పెంచేలా ఉంది. సీఎన్‌బీసీకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్‌లో అత్యధిక సుంకాలు ఉన్నాయి. మేము భారత్‌తో చాలా తక్కువ వ్యాపారం చేస్తాం. ముందు 25 శాతానికి అంగీకరించాం, కానీ రాబోయే 24 గంటల్లో దాన్ని గణనీయంగా పెంచాలని నేను భావిస్తున్నాను" అని ట్రంప్ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. రష్యా యుద్ధానికి భారత్ తన చమురు కొనుగోళ్ల ద్వారా ఆర్థికంగా సహకరిస్తోందని ఆయన ఆరోపించారు.

### విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఔషధాలపై 250 శాతం సుంకాలు!

ఈ క్రమంలో ట్రంప్ మరో సంచలన ప్రకటన కూడా చేశారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఔషధాలపై (ఫార్మాస్యూటికల్స్) భారీగా సుంకాలు విధించనున్నట్లు మంగళవారం వెల్లడించారు. అమెరికాలో ఔషధాల తయారీని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సీఎన్‌బీసీకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఈ సుంకాలు క్రమంగా 250 శాతం వరకు చేరవచ్చని స్పష్టం చేశారు. మొదట తక్కువ శాతంతో సుంకాలు ప్రారంభమవుతాయని, ఏడాది నుంచి 18 నెలల వ్యవధిలో వీటిని 150 శాతం, ఆ తర్వాత 250 శాతానికి పెంచుతామని ట్రంప్ వివరించారు. "మా దేశంలోనే ఫార్మాస్యూటికల్స్ తయారు కావాలని మేము కోరుకుంటున్నాం" అని ఆయన అన్నారు. అంతేకాకుండా, రాబోయే వారం రోజుల్లో విదేశీ సెమీకండక్టర్లు, చిప్‌లపై కూడా సుంకాలు విధిస్తామని తెలిపారు.

# అసలైన భారతీయుడెవరో న్యాయమూర్తులు నిర్ణయించరు

ఈ విధంగా స్పందించారు. పార్లమెంటు వద్ద మీడియాతో మాట్లాడుతూ, న్యాయవ్యవస్థపై తమకు పూర్తి గౌరవం ఉందని, అయితే పౌరుల దేశభక్తిని నిర్ధారించడం వారి పని కాదని ఆమె అన్నారు. భారత సాయుధ బలగాల గురించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల పట్ల సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చిన కొద్దిసేపటికే ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ, "ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడి ప్రాథమిక బాధ్యత. మా సోదరుడు రాహుల్ గాంధీ సైన్యానికి వ్యతిరేకంగా ఎన్నడూ మాట్లాడరు. ఆయనకు మన సైన్యం పట్ల అపారమైన గౌరవం, అభిమానం ఉన్నాయి" అని వివరించారు. ప్రతిపక్ష నాయకుల దేశభక్తిని, పౌరసత్వాన్ని ప్రశ్నించే ప్రయత్నాలను ప్రియాంక గాంధీ తీవ్రంగా ఖండించారు. గతంలో 2019లో రాహుల్ గాంధీ పౌరసత్వంపై ప్రశ్నలు తలెత్తినప్పుడు కూడా ఆమె ఇదే విధంగా గట్టిగా బదులిచ్చారు. "రాహుల్ గాంధీ భారతీయుడని దేశం మొత్తానికీ తెలుసు. ఆయన ఇక్కడే పుట్టారు, అందరి కళ్ల ముందే పెరిగారు. ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు, ఇటువంటి అర్థం లేని ఆరోపణలు ఎందుకు?" అని ఆమె గతంలో వ్యాఖ్యానించారు.

# సీజ్‌ఫైర్ ఉల్లంఘించిన పాకిస్థాన్

బలగాలు.. దీటుగా తిప్పికొట్టాయి. ఇరు సైన్యాల మధ్య 15 నిమిషాల పాటు కాల్పులు కొనసాగినట్టు అధికార వర్గాలు తెలిపాయి. అయితే, క్షతగాత్రులు లేదా ప్రాణనష్టంపై ఇప్పటి వరకూ ఎటువంటి సమచారం లేదు. కాగా, ఆపరేషన్ సిందూర్ సమయంలో జరిగిన కాల్పులు విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇదే తొలిసారి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7న ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్ భూభాగంలోకి చొచ్చుకెళ్లిన భారత్ సైన్యం అక్కడ ఉగ్రవాద శిబిరాలపై దాడిచేసింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకుని యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. అయితే, నాలుగు రోజుల అనంతరం ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరగడంతో ఘర్షణలు తగ్గుముఖం పట్టాయి. అయితే, సీజ్‌ఫైర్‌ను ఉల్లంఘిస్తే ఈసారి గట్టిగానే బదులిస్తామని భారత్ హెచ్చరించింది. దాదాపు మూడు నెలల పాటు ఒప్పందానికి కట్టుబడిన దాయాది మళ్లీ తన వక్రబుద్ధిని చాటుకుంది.

# కోమటిరెడ్డి బ్రదర్స్ పాలిటిక్స్

జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని చెప్పారని అయితే మంత్రి పదవి ఇస్తారా లేదా అనేది పార్టీ హైకమాండ్ ఇష్టమని చెప్పారు. వేరే పార్టీల నుంచి వచ్చిన వారికీ తన కంటే జూనియర్లకు కూడా మంత్రి పదవి ఇచ్చారని గుర్తు చేశారు. ఎవరి కాళ్లు పట్టుకుని మంత్రి పదవి తెచ్చుకోవాలని అనుకోవట్లేదని రాజ్‌గోపాల్ రెడ్డి తెలిపారు. దిగజారి బతకడం తనకు తెలియదని మళ్లీ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. మునుగోడు ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తానని తన నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పనిని ఎప్పటికీ చేయనని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తేల్చి చెప్పారు.

# ఎన్డీఏ భేటీలో పలు తీర్మానాలు

సంబంధాలు సహా పలు అంశాల గురించి కూలంకషంగా చర్చించింది. వాటిపై రూపొందించిన పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది.

### ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహాదేవ్

ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో 'ఆపరేషన్ సింధూర్'పై తీర్మానం ఆమోదించారు. ఈ తీర్మానంలో ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహాదేవ్ సమయాల్లో అసాధారణ ధైర్య సాహసాలు, నిబద్ధత కనబరిచిన సాయుధ బలగాలకు సెల్యూట్ చేసింది ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ. దేశాన్ని కాపాడాలనే వారి అచంచలమైన అంకితభావాన్ని ఈ తీర్మానం హైలైట్ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ ప్రగాఢ సానుభూతి, గౌరవం ప్రకటించింది. ఈ క్లిష్ట సమయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రదర్శించిన అసాధారణ నాయకత్వాన్ని ఈ తీర్మానం ప్రశంసించింది. ఆయన అచంచలమైన సంకల్పం, దార్శనికత, రాజనీతిజ్ఞత, తిరుగులేని ఆదేశాలు దేశాన్ని సముచితంగా నడిపించడమే కాకుండా, భారతీయుల హృదయాల్లో ఐక్యత, గర్వం, కొత్త స్ఫూర్తిని రగిలించాయని తీర్మానంలో పేర్కొన్నారు.

### ఉగ్రవాదంపై ఉక్కుపాదం

పహల్గామ్ దాడికి ప్రతిస్పందనగా ఈ ఏడాది మే 6-7 తేదీల్లో భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిందని, దీన్ని ప్రధాని మోదీ స్వయంగా పర్యవేక్షించారని ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ ప్రశంసించింది. దేశ సైనిక శక్తి, సుదృఢ నాయకత్వం పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన వారి కుటుంబాలకు న్యాయం అందించిందని పేర్కొంది. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పటికీ క్షమించదని పునరుద్ఘాటించింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత కేంద్రం చేపట్టిన కార్యక్రమాలను ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ గుర్తు చేసింది. ప్రధాని మోదీ ఆదేశాల మేరకు వివిధ పార్టీలకు చెందిన 59 మంది పార్లమెంట్ సభ్యులు 32 దేశాల్లో పర్యటించారని, పాకిస్తాన్, ఆ దేశం ప్రోత్సాహిత ఉగ్రవాదం గురించి ఆయా దేశాలకు వివరించాయని, మద్దతును కూడగట్టాయని పేర్కొంది. పహల్గామ్ దాడికి కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)ను అమెరికా విదేశీ ఉగ్రవాద సంస్థ (ఎఫ్టీఓ)గా గుర్తించడాన్ని ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ స్వాగతించింది. టీఆర్ఎఫ్ ను గ్లోబల్ టెర్రరిస్ట్ (ఎస్డీజీటీ) గా గుర్తించడం పట్ల హర్షం వ్యక్తం చేసింది. బ్రిక్స్ సభ్య దేశాలు సైతం పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఖండించాయని, ఇది భారత్ సాధించిన పురోగతిగా అభివర్ణించింది.

## ఆగస్టు 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'పీ4' కార్యక్రమం అమలు

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆగస్ట్ 19 నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కొత్త కార్యక్రమం అమల్లోకి రానుంది. ఆగస్ట్ 19 నుంచి పీ-4 కార్యక్రమం అమలు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. పీ-4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్టనర్‌షిప్) కార్యక్రమం అమలుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. సచివాలయం వేదికగా జరిగిన సమీక్షా సమావేశంలో సీఎంతో పాటుగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదరిక నిర్మూలన కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చంద్రబాబు అన్నారు. పీ4 కార్యక్రమం కింద బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని వివరించారు. అలాగే మార్గదర్శుల ఎంపికలో వ్యతిరేకత రాకుండా చూడాలని చంద్రబాబు సూచించారు.మరోవైపు పీ-4 కార్యక్రమం కింద సంపన్న వర్గాలలోని తొలి 10 శాతం మంది.. అట్టడుగున ఉన్న 20 శాతం వర్గాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి తోడ్పడటమే దీని ముఖ్య ఉద్దేశం. దత్తత తీసుకునే వారిని మార్గదర్శులు అని పేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా పేర్కొంటారు. అయితే మార్గదర్శుల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. మార్గదర్శులుగా మారాలని ఎక్కడా ఎవరినీ బలవంతం చేయొద్దని అధికారులను ఆదేశించారు. మంచి పనులను అడ్డుకునేందుకు కొంతమంది ప్రయత్నిస్తారని ప్రజలలో వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నిస్తారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. అప్పట్లో జన్మభూమి, శ్రమదానం చేపట్టిన సమయంలోనూ ఇలాంటి సమస్యలు ఎదుర్కొన్నట్లు చంద్రబాబు గుర్తు చేశారు.మరోవైపు బంగారు కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. బంగారు కుటుంబాలకు యథాతథంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందుతుందని అలాగే పీ-4 కార్యక్రమం కింద అదనపు సాయం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 9,37,913 బంగారు కుటుంబాలను ఎంపిక చేసినట్లు చంద్రబాబు తెలిపారు. అలాగే 1,03,938 మందిని మార్గదర్శులుగా గుర్తించినట్లు వివరించారు. పీ-4 కార్యక్రమం కింద తాను 250 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు చంద్రబాబు వివరించారు. అలాగే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని సీఎం నారా చంద్రబాబు నాయుడు వివరించారు.

# ఉత్తర కాశీలో జలప్రళయం

ఉత్తరాఖండ్ (ప్రశ్న న్యూస్) దేవభూమి ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ఉత్తరకాశీ జిల్లాలో మంగళవారం సంభవించిన కుండపోత వర్షం (క్లౌడ్ బరస్ట్) పెను విషాదాన్ని మిగిల్చింది. హర్సిల్ సమీపంలోని ధారాలీ ప్రాంతంలో ఆకస్మిక వరద పోటెత్తడంతో ఒక గ్రామం పూర్తిగా కొట్టుకుపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనలో పలువురు స్థానికులు గల్లంతైనట్లు సమాచారం అందడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ధారాలీ వద్ద ఉన్న ఖీర్ గఢ్ వాగులో నీటిమట్టం ఒక్కసారిగా ప్రమాదకర స్థాయిలో పెరగడంతో వరద నీరు సమీపంలోని మార్కెట్ ప్రాంతాన్ని ముంచెత్తింది. దీనివల్ల తీవ్ర ఆస్తి నష్టం సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీస్, అగ్నిమాపక శాఖ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్), భారత సైన్యం రంగంలోకి దిగాయి. విపత్తు సహాయక బృందాలు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు ప్రారంభించాయి.ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ధారాలీ ప్రాంతంలో కుండపోత వర్షం వల్ల జరిగిన నష్టం గురించి తెలిసి చాలా బాధపడ్డాను. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి" అని ఆయన 'ఎక్స్' వేదికగా తెలిపారు. సీనియర్ అధికారులతో తాను నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నానని చెప్పారు. "అందరూ క్షేమంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. అధికారులు నదీ తీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. నదులు, వాగుల వద్దకు వెళ్లవద్దని, పిల్లలు, పశువుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.కాగా, ఆగస్టు 4 నుంచి ఉత్తరకాశీ, పౌరీ గఢ్వాల్, టెహ్రీ, చమోలీ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఒకరోజు ముందే హెచ్చరికలు జారీ చేసింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో డెహ్రాడూన్ జిల్లా యంత్రాంగం పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించింది. ముఖ్యమంత్రి ధామి కూడా అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ సమావేశం నిర్వహించి సంసిద్ధతను సమీక్షించారు. అయినప్పటికీ ఈ స్థాయిలో నష్టం జరగడం విచారకరం.

# కాళేశ్వరం ప్రాజెక్టుకు పర్మిషన్ ఇచ్చింది కేంద్రమే

చేశారు. కమిషన్ ఒకవైపు నిలబడి రిపోర్ట్ ఇచ్చినట్లు కనిపిస్తుందని, అది బేస్ లెస్ గా ఉందన్నారు. రైతులకు నీళ్లు ఇవ్వాలని కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటే రాజకీయ జోక్యం అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

### కమిషన్ల రిపోర్టులు నిలబడవు.. రేవంత్ సీరియల్స్ డ్రామా

తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్ట్ లీకులు, చేసిన ఆరోపణలపై స్పందించిన మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గతంలో ఎన్నో కమిషన్లు రిపోర్టులు ఇచ్చినా అవి న్యాయస్థానంలో నిలబడలేదు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మీద అప్పటి జనతా ప్రభుత్వం వేసిన షా కమిషన్, చంద్రబాబు మీద కమిషన్లు వేశారు. కానీ ఏ కమిషన్ కోర్టుల్లో నిలబడవు. ఎప్పటికైనా సత్యం, ధర్మమే గెలుస్తుంది. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారు. అంతా గమనిస్తే సీరియల్స్ గా వ్యవహారం ఉంది. ఫేమస్ సీరియస్ కార్తీకదీపం, దాని తరువాత గుడి గంటలు, బ్రహ్మముడి అనే సీరియల్స్ లా రేవంత్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నారు.

రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి, వ్యక్తిగతంగా కేసీఆర్ ను హింసించాలని రేవంత్ రెడ్డి ప్లాన్ చేశారు.కాళేశ్వరం ద్వారా రైతులకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్నా ఆ పని చేయకుండా ఇబ్బంది పెడుతున్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ కు వెళ్తే అడ్డుకున్నారు. తుమ్మిడిహట్టి వద్ద గత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పనులు చేయలేదు. అక్కడ నీటి లభ్యత లేదు. అక్కడ వైల్డ్ లైఫ్ సాంక్చుయరీ ఉంది. ఒకవేళ నీళ్లు ఉంటే కాంగ్రెస్ అధికారం లోకి ఏడాదిన్నర పూర్తయినా తట్ట మట్టి కూడా ఎందుకు తీయలేదు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు అనేందుకు మీతో ఏ రిపోర్ట్ ఉంది. 152 మీటర్లకు మహారాష్ట్ర నుంచి పర్మిషన్ తీసుకున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. గంటసేపు ఇక్కడే ఉంటానని బేగంపేట ఎయిర్ పోర్టులో కేసీఆర్ సవాల్ విసిరితే సమాధానం లేదు. ఈరోజు అయినా వచ్చి ఆ అగ్రిమెంట్ పేపర్లు చూపాలని డిమాండ్ చేస్తున్నాం.ఏడాది పాలనలోనే కేసీఆర్ ఎంతో చేసి చూపించారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ప్రాజెక్టులతో తాగునీటిని, సాగునీటిని ఇచ్చారు. రెండేళ్లు కావొస్తున్నా ఒక్క ఎకరానికైనా రేవంత్ రెడ్డి నీళ్లు ఇచ్చారా.? ఢిల్లీకి కమీషన్ల మూటలు తీసుకెళ్లావు. ప్రతిపక్షాల మీద కమీషన్లు వేశావు. వచ్చే రెండేళ్లు కూడా డ్రామాలు తప్పా కాంగ్రెస్ పాలనతో ప్రయోజనం లేదు.

కాళేశ్వరం నీళ్లు రైతులకు ఇవ్వకుండా, ఏపీ ప్రాజెక్టు బనకచర్లకు నీళ్లు ఇవ్వడానికి కుట్రలు చేస్తున్నారు. సర్ ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం వద్ద డ్యామ్ కడితే అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం కమిషన్లు వేసి వేధించింది. కానీ కాటన్ ప్రజల గుండెల్లో దేవుడిగా మిగిలిపోయారు. రేపు కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతారు. కాళేశ్వరం తెలంగాణకు వరప్రదాయని. కాళేశ్వరం కూలిందని చెబుతాడు. మొన్న నల్గొండలో గందమల్ల ప్రాజెక్టుకు వెళ్లి టెంకాయ కొట్టింది రేవంత్ రెడ్డి. కాళేశ్వరం ప్రాముఖ్యత తెలుసు కనుక మూసీకి తెచ్చి నీళ్లు కలుపుతా అంటున్నారు. ప్రాణహిత- చేవెళ్లలో రూ. 11 వేల కోట్లు ఖర్చు చేశామని ఉత్తమ్ చెబుతున్నాడు. 2014 రాష్ట్ర ఏర్పాటు నాటికి ప్రాణహిత చేవెళ్ల పనులకు పెట్టిన ఖర్చు రూ. 3,700 కోట్లు మాత్రమే. అబద్ధాలకు కూడా హద్దులు ఉండాలి. సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్లు పేరుమీద రూ. 2,300 కోట్లు దొబ్బారు.

### తుమ్మిడిహట్టిని కాదని మేడిగడ్డలో బ్యారేజీ

ఇక్కడ నీటి లభ్యత లేకపోవడంతో బ్యారేజీని మేడగడ్డ వద్ద కట్టాం. కేంద్ర వాటర్ కమిషన్ 2015లో ఫిబ్రవరి, మార్చి నెలలో రాసిన రిపోర్టును చూపించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో 165 టీఎంసీలలో ఎగువరాష్ట్రాలకు 63 టీఎంసీల నీళ్లు పోతే తెలంగాణకు 102 టీఎంసీలు వస్తాయని సీడబ్ల్యూసీ పంపిన రిపోర్టులను హరీష్ రావు ప్రదర్శించారు. 100 టీఎంసీలు ఉంటే ప్రామాణికంగా 75 టీఎంసీలను తీసుకుంటారు.

ఎగువ రాష్ట్రాలు ఎక్కువ నీటిని వాడాయని అప్పుడే తేలింది. అప్పటి కేంద్ర జలవనరుల మంత్రి హైడ్రాలజీ పర్మిషన్ గురించి పేర్కొన్న లెటర్ లోనే 163 టీఎంసీల నీటి లభ్యత ఉండదని ప్రత్యామ్నాయం చూసుకోవాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మీరు సూచించిన ప్రతిపాదన మేరకు మేడిగడ్డకు బ్యారేజీ మార్చామని కేంద్రానికి ఇచ్చిన డీపీఆర్ లో అప్పటి మా ప్రభుత్వం స్పష్టం చేసింది. నీటి ఎత్తిపోతల కోసం మేడిగడ్డకు అనుసంధానంగా అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కడుతున్నామని కేంద్రానికి మేం తెలిపాం. ఇందులోకి దాపరికం ఏముందని హరీష్ రావు ప్రశ్నించారు.

## కూటమి పాలనలో
# అవినీతి పేట్రేగింది

జిల్లాల వైసీపీ లీగల్ సెల్ నాయకుల భేటీలో జగన్ మాట్లాడారు. తమకు గిట్టని వారు, నచ్చని వారిపై దౌర్జన్యం చేస్తున్నారని, ఎవరైనా స్వరం గట్టిగా వినిపిస్తే తట్టుకోలేని వైనం కనిపిస్తోందని ఆరోపించారు. ఎలాగైనా తీసుకుని పోయి వారిని జైల్లో వేయాలన్న కక్ష కనిపిస్తోందన్నారు. ఎలాగైనా వారిని చిత్ర హింసలు పెట్టాలని ఆలోచిస్తున్నారన్నారు. వారి పరువు తీయాలనే నీచమైన సంస్కృతి కనిపిస్తోందన్నారు.ఈ సందర్భంగా అరెస్టులపై స్పందిస్తూ ఒక మనిషిని జైల్లో పెట్టడం అత్యంత హేయమని జగన్ వ్యాఖ్యానించారు.

అది వారి పరువు, ప్రతిష్టతో ఆడుకోవడమే అన్నారు. అన్నీ తెలిసి కూడా ఇవన్నీ చేస్తున్నారన్నారు. తప్పు చేయకపోయినా బురద వేస్తున్నారన్నారు. వైయస్సార్‌సీపీ కార్యకర్తల్ని వేధింపులకు గురి చేస్తున్నారని, తప్పుడు సాక్ష్యాలు, అక్రమ కేసులతో కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారికి తోడుగా నిలబడుతున్న పార్టీ లాయర్లను జగన్ అభినందించారు. వారి అంకితభావం, సేవలన్నీ గుర్తు పెట్టుకుంటామన్నారు. జగన్ 2.0 లో వారందరికీ పూర్తి న్యాయం చేస్తామన్నారు. మరోవైపు అమరావతి నిర్మాణం పేరుతో యథేచ్ఛగా దోపిడి చేస్తున్నారని, చదరపు అడుగు రూ.4 వేలు లేదా రూ.4500కు బ్రహ్మాండంగా కట్టొచ్చని జగన్ తెలిపారు. లగ్జరీగా ఎక్కడైనా, హైదరాబాద్, బెంగళూరులో కట్టొచ్చన్నారు. కానీ అమరావతిలో చదరపు అడుగు నిర్మాణాన్ని రూ.9500, రూ.10 వేలకు ఇచ్చారన్నారు. 10 శాతం మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇచ్చి, 8 శాతం తీసుకుంటున్నారు. ఇది కూడా కళ్లముందే కనిపిస్తున్న నిజమన్నారు. విద్యుత్ ఒప్పందాల విషయంలోనూ ఇదే పరిస్థితి అన్నారు. ఇన్ని మోసాలు, దారుణాలు చేస్తున్న వారికి దేవుడు బుద్ధి చెబుతాడని, తంతే ఎక్కడ పడతారో వాళ్లకూ తెలియదన్నారు.

# ద్వితీయ శ్రేణి న్యాయమూర్తికి సన్మానం

బాన్సువాడ,: కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి టి. చంద్రశేఖర్ నూతనంగా నియమితులై బాధ్యతలు స్వీకరించినందున మంగళవారం రాష్ట్ర మానవ హక్కుల సహాయ సంగం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ఎం. ఎ సలీం, మహిళ రాష్ట్ర చైర్మన్ షబానా బేగం, తెలంగాణ జోనల్ వక్త న్యాయవాది ఇక శ్రీనివాసరావు, ఇతర న్యాయవాదులు నరసింహ చారి, హైకోర్టు న్యాయవాది కే అనిత, న్యాయవాది టి. ఎన్. నారాయణ, అహ్మద్ లు శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు.

# 8న తేదీన సిట్ ఎదుటకు బండి సంజయ్

సేకరించారని సిట్ ఎదుట కేంద్ర మంత్రి పలు ఆధారాలను సమర్పించే అవకాశం ఉందని ఆయన అనుచరులు చెబుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో జడ్జీల ఫోన్లను సైతం ట్యాప్ చేయడంపట్ల బీజేపీ సీరియస్ గా ఉందని భార్యభర్తల బెడ్రూం మాటలను కూడా చేశారని గుర్తించారని అంటున్నారు. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని హైకోర్టులో బీజేపీ లీగల్ సెల్ పిటిషన్ దాఖలు చేసింది.బండి సంజయ్ విజ్ఞప్తితో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ పాత్రపై ఐబీ వర్గాలు ఆధారాలు సేకరిస్తున్నాయని చెబుతున్నారు. కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని సిట్ ఎదుట రాధాకిషన్ రావు అంగీకరించారు. డీజీపీ ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ప్రభాకర్ రావు వాంగ్మూలం ఇచ్చారు. ఈ కేసులో ఇప్పిటకే కేసీఆర్, కేటీఆర్ ల చుట్టూ ఉచ్చు బిగుస్తోందని భావిస్తున్నారు. ఈనెల 8న బండి సంజయ్ సిట్ ఎదుట బండి సంజయ్ ఇచ్చే వాంగ్మూలం కీలకం కానుంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై జాతీయ స్థాయిలో చర్చపెట్టాలని భావిస్తున్నారు.బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన ఫోన్లు ట్యాప్ అయ్యాయని ఆరోపించారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులు , క్తిగత సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. సిట్ దర్యాప్తులో బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్‌కు గురైన బాధితుల జాబితాలో ఉన్నట్లు సిట్ అధికారులు గుర్తించారు. మాజీ పోలీసు అధికారి ప్రణీత్ రావు ఫోన్‌లో లభించిన రికార్డింగ్‌లు, చాట్ హిస్టరీలలో ట్యాపింగ్‌కు సంబంధించిన సమాచారం బయటపడినట్లు సిట్ తెలిపింది. ఈ కేసులో బండి సంజయ్‌తో పాటు నాడు పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి, ఈటల రాజేందర్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, వివేక్ వేంకటస్వామి వంటి ప్రముఖుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. అయితే సీఎం రేవంత్ రెడ్డి తన ఫోన్ ట్యాప్ చేయలేదని అనుకుంటున్నానని అందుకే తనకు సిట్ నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. బండి సంజయ్‌కు సన్నిహితుడైన బోయినపల్లి ప్రవీణ్ రావు ఫోన్ కూడా ట్యాప్ అయినట్లుగా భావిస్తున్నారు. సిట్ బండి సంజయ్‌ను సాక్షిగా విచారించేందుకు 2025 జులై 24న హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌లో హాజరు కావాలని నోటీసులు జారీ చేసింది, కానీ పార్లమెంట్ సమావేశాల కారణంగా ఆయన జులై 28కి సమయం కోరారు. అప్పుడు కూడా ఆయన తీరిక లేకుండా ఉండటంతో హాజరు కాలేకపోయారు. ఆగస్టు 8న మధ్యాహ్నం 3 గంటలకు హాజరు అవ్వాలని నిర్ణయించుకున్నారు.

# సృష్టి ఫెర్టిలిటీ కేసులో కీలక పరిణామం

బ్యాంక్ లావాదేవీలను పరిశీలించిన అధికారులు భారీగా నగదు బదిలీలు జరిగినట్లుగా గుర్తిచారు.

### ముగియనున్న నమ్రత కస్టడీ

సికింద్రాబాద్ లో సృష్టిఫెర్టిలిటీ సెంటర్ మోసాలను రాజస్దాన్ దంపతులు బయటపెట్టిన నాటి నుండి వేగంగా పరిణామాలు మారుతున్నాయి. ఇప్పటికే నమ్రతను ఐదురోజుల కస్టడీకి తీసుకున్న గోపాలపురం పోలీసులు, నేటితో కస్టడి గడువు ముగియనుండంతో కస్టడీ పొడిగించాలంటూ కోర్టును ఆశ్రయించే అవకాశాలున్నాయి. మొదటి రోజు పోలీసులు కస్టడీ ముగిసిన తరువాత బయటకు వస్తూ ,తానే తప్పు చేయలేదని, రాజస్దాన్ దంపతులు బిడ్డను దత్తత అడిగితే ,ఏర్పాటు చేశామంటూ చెప్పింది కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత. కానీ ఆ తరువాత వేగంగా జరగుతున్న పరిణామాలు నిందితురాలు నమ్రత కావాలనే కేసును తప్పుదోవ పట్టించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.

### విచారణలో సహకరించని డాక్టర్ నమ్రత

ఐదు రోజుల పాటు పోలీసు కస్టడిలో డాక్టర్ నమ్రత , పోలీసులకు ఏ మాత్రం సహకరించలేదని తెలుస్తోంది. చెప్పిందే చెప్పడం,తాను తప్పు చేయలేదని నమ్మించ్చే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ కేసులో ప్రమేయం ఉన్న మరో డాక్టర్ విజ్జులతను విదేశాలకు పారిపోతుండగా సీఐఎస్ఎఫ్ పోలీసులు శంషాబాద్ ఎయిర్ పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే విజ్జులతకు లుక్ అవుట్ నోటీసులిచ్చిన పోలీసులు ,పాస్ పోర్టు ఎంట్రీ ఆధారంగా గుర్తించి, విదేశాలకు పారిపోకుండా ఆపగలిగారు. డాక్టర్ నమ్రతతో కలసి సరోగసి, ఐవిఎఫ్ లను విజ్జులత నిర్వహించేవారని తేలింది. సరోగసి కోసం వచ్చే దంపతుల వద్ద లక్షల రూపాయలు వసూలు చేస్తున్న నమ్రత తనపై ఎవరికీ అనుమానం రాకుండా , సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అనుమతులు విజ్జులత పేరుతో తీసుకున్నట్లుగా విచారణలో తేలింది.

### బ్యాంక్ ఖాతాల్లో భారీ నగదు లావాదేవిలు

తాజాగా నమ్రతతోపాటు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ బ్యాంక్ ఖాతాలను పరిశీలించిన అధికారులు, 2019 నుండి 2025 మధ్య భారీగా వీరి ఖాతాలో నగదు క్రెడిట్ అయినట్లుగా గుర్తించారు. దాంతో వీరి బ్యాంక్ ఖాతాలను కూడా ఫ్రీజ్ చేసే అవకాశాలున్నాయి. ఇన్నాళ్లు రాజస్దాన్ దంపతులు మాత్రమే బయటకు రాగా, తాజాగా మరో ఐదుగురు బాధితులు తామూ సరోగసి పేరుతో నమ్రతా చేతిలో మోసపోయామంటూ పోలీసులను ఆశ్రయించారు. సరోగసి పేరుతో నల్గొండకు చెందిన దంపతుల వద్ద నుండి 11 లక్షలు వసూలు చేయగా, ఓ ఎన్ఆర్ఐ వద్ద నుండి 19లక్షలు తీసుకున్నారు. హైదరాబాద్ లో ఓ జంట వద్ద నుంచి 16.5లక్షలు వసూలు చేశారు. మరో జంట వద్ద 12.5 లక్షలు వసూలు చేశారు. పిల్లలు లేని దంపతులు సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కు వస్తే చాలు , సరోగసి వద్దు, ఐవిఎఫ్ ముద్దంటూ మాయమాటలు చెప్పి, నమ్మించి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. ఓవైపు డాక్టర్ నమ్రతను విచారిస్తూనే, కేసుతో సంబంధం ఉన్న మరో ఐదుగురు నిందితులను కూడా వేరువేరుగా విచారిస్తున్నారు. ఇప్పటికే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ లలో వరుస తనిఖీలు నిర్వహించిన పోలీసులు ,పలు కీలక ఆధారాలను సేకరించినట్లు సమాచారం.ద

# పేపర్ బ్యాలెట్లతోనే ఎన్నికలు నిర్వహించాలి

అది భారత ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. భారత ఎన్నికల కమీషన్ తో సమావేశం తరువాత ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్ పలు అంశాలపై స్పందించారు. నవంబర్ లో జరిగే బీహార్ ఎన్నికలతోనే పేపర్ బ్యాలెట్ ను ప్రవేశపెట్టి, తరువాత జరిగే సాధారణ ఎన్నికలనూ బ్యాలెట్ తోనే నిర్వహించాలని కోరామనని కేటీఆర్ స్పష్టం చేశానారు. ఎన్నికల సంస్కరణలు, ప్రతిపాదనలు, ప్రవర్తనా నియమావళి సంబంధిత అంశాలపై చర్చించాలన్న భారత ఎన్నికల కమిషన్ ఆహ్వానం మేరకు వారితో సమావేశమయ్యామని కేటీఆర్ చెప్పారు. కారు గుర్తును పోలిన గుర్తులతో బీఆర్ఎస్ కు జరుగుతున్న నష్టాన్ని వివరించి తక్షణమే వాటిని తొలగించాలని కోరినట్టు తెలిపారు. ఇక బీహార్ లో జరుగుతున్న ఓటర్ జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు వస్తున్న అనుమానాలు, కలుగుతున్న ఆందోళనలను తొలగించాలని కోరామన్నారు.

కాళేశ్వరం కమీషన్ నివేదిక పై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుందన్న కేటీఆర్, మైకులు కట్ చేయకుండా తమను అసెంబ్లీలో మాట్లాడనిస్తే ప్రభుత్వంతో ఫుట్ బాల్ ఆడుకుంటామన్నారు.అమెరికా, యూకే, జర్మనీ, ఇటలీ తో పాటు ఇంకా చాలా దేశాలు ఈవీఎంలతో కొన్ని ప్రయోగాలు చేసి, ఆ తరువాత ప్రజలకు అనుమానాలు రావడంతో ఓటింగ్ మెషిన్లను వద్దనుకుని ఆయా దేశాలు తిరిగి పేపర్ బ్యాలెట్ కే వెళ్లాయన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం. 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశం. దాదాపు వంద కోట్ల ఓటర్లు మన దేశంలో ఉన్నారు. ఇలాంటి దేశంలో మిషన్ లతో నష్టం జరుగుతుందని, తమ ఓటు అనుకున్న వ్యక్తికి పోవడం లేదని ప్రజలకు అనుమానాలు వస్తే అది ప్రజాస్వామ్యానికి చేటు అన్నారు. అందుకే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను పక్కనపెట్టి తిరిగి పేపర్ బ్యాలెట్ తీసుకోవాలని మా పార్టీ తరపున ఎలక్షన్ కమిషన్ ను కోరామమన్నారు.బీహార్ లో జరుగుతున్న ఓటర్ జాబితా సవరణ మీద వస్తున్న అనుమానాలు, దాదాపు 65 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని అక్కడి రాజకీయ పార్టీలు చేస్తున్న ఆందోళనపై ఎన్నికల కమిషన్ తో మాట్లాడామమన్నారు. చనిపోయిన వారి, వలస కార్మికులు, స్పందించని వారి ఓట్లను తీసేశామని కమీషన్ చెప్పిందని.. అన్ని రాజకీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకుని ఓటర్ జాబితా సవరణ చేయాలని మేము చెప్పాము. ముఖ్యంగా తాలూకా లెవెల్లో, మండల్ లెవెల్లో బూత్ లెవల్లో ప్రతిపక్షాలను భాగస్వామ్యం చేసి పారదర్శకంగా చేస్తే అన్ని పార్టీల మద్దతు ఉంటుందని తెలిపామన్నారు. ఎవరి ఓట్లు తీస్తున్నారు? ఎందుకు తీస్తున్నారు? ఏ కారణంతో తీస్తున్నారన్న విషయాన్ని అన్ని పార్టీలకు చెప్పి పారదర్శకంగా తీసేయాలని ఎన్నికల కమీషన్ కు చెప్పామని కేటీఆర్ తెలిపారు.బీసీలతో కాంగ్రెస్ పార్టీ క్రూరమైన పరిహాసం ఆడుతుందని శాసనసభలో బిల్లు పెట్టినప్పుడే మేము చెప్పామమని కేటీఆర్ గుర్తు చేశారు. 42% రిజర్వేషన్లు అని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ డ్రామా చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే లేవు. ఇంకా వేరే హామీలు కూడా ఉన్నాయి. వాటిని అమలుచేయకుండా ఆ పార్టీ నాటకాలు ఆడుతోందన్నారు. రాజకీయాల్లో 42 శాతం వాటా వస్తే రాజకీయ నాయకులకే లాభం జరుగుతుంది. కానీ బీసీ జాతికి లాభం కావాలంటే, బీసీల్లో ఉండే పేదవారికి లాభం జరగాలంటే 42% కాంట్రాక్టులు ఇవ్వండి, 42 శాతం రిజర్వేషన్లు విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో ఇవ్వాలన్నారు.

655 పేజీల కమిషన్ నివేదికను 60 పేజీలకు కుదించడంలోనే కాంగ్రెస్ భాగోతం అర్థమైందని కేటీఆర్ విమర్శఇంచారు. రిపోర్ట్ ఎవరూ చదవకముందే ఆ రెండు పత్రికలు మాత్రం రోత వార్తలను రాసి కేసిఆర్ గారి మీద , బీఆర్ఎస్ మీద దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శఇంచారు. అసెంబ్లీలో మా మైకులు కట్ చేయకుండా మమ్మల్ని మాట్లాడిస్తే ఎవరు నిజం చెబుతున్నారు? ఎవరు అబద్ధం చెపుతున్నారో తెలిసిపోతుంది. కాంగ్రెస్ పార్టీకి దమ్ముందా? అని ప్రశఅనించారు. కాళేశ్వరం, బీఆర్ఎస్ మీద దుష్ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీని చీల్చి చెండాడి ఫుట్ బాల్ ఆడుతామని హెచ్చరించారు.

# సైబర్ వలలో భారతీయులు

## – ఒక్క ఏడాదిలోనే
## రూ.23 వేల కోట్ల మోసాలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెను సవాల్ విసురుతున్నాయి. ఎన్ని సైబర్ భద్రతా చర్యలు, టూల్స్ అందుబాటులోకి తీసుకువచ్చి ఎత్తులు వేసినా వాటికి పైఎత్తులు వేస్తూ సైబర్ నేరగాళ్లు కొరకరాని కొయ్యలాగా మారుతున్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఎక్కడో ఓ మూలన ఉండి ఖాతాల్లో ఉన్న డబ్బును ఊడ్చేస్తున్నారు. చాలా మంది ఏళ్లుగా దాచుకున్న సేవింగ్స్, జీవితాంతం పనిచేసి కూడబెట్టుకున్న పీఎఫ్ డబ్బులు, పిల్లల చదువులు, పెళ్లిళ్ల కోసం దాచి పెట్టిన డబ్బు ఆస్తులు అమ్మగా వచ్చిన సొమ్ములు అకౌంట్లలోకి పడగానే స్మార్ట్‌గా కొట్టేస్తున్నారు. ఒకప్పుడు ఓటీపీ, పిన్ నంబర్, ఏటీఎం కార్డులు, అకౌంట్ నంబర్లు తెలుసుకుని సైబర్ మోసాలకు పాల్పడితే టెక్నాలజీ పెరిగిన తర్వాత అవేమీ లేకుండానే ఖాతాను ఖాళీ చేస్తున్నారు. ఒక్కసారి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడితే ఉన్నదంతా ఊడ్చేవరకు వదిలిపెట్టరు. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి సైబర్ నేరాలు తీవ్ర భయాందోళనలను కలిగిస్తూనే ఉన్నాయి. మన దేశంలోనూ గత కొన్ని ఏళ్లుగా సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయి. ఇక 2024 ఏడాదిలోనే దేశంలో రూ.22,842 కోట్ల మోసాలు జరిగినట్లు తాజాగా వెల్లడి కావడం మరింత భయాందోళనలకు గురిచేస్తోంది.భారత్‌లో సైబర్ నేరాలకు సంబంధించి డేటాలీడ్స్ అనే మీడియా, టెక్నాలజీ కంపెనీ తాజాగా ఒక రిపోర్ట్‌ను విడుదల చేసింది. అందులో వెల్లడైన లెక్కలు తీవ్ర ఆందోళనకు దారితీస్తున్నాయి. 2023 ఏడాదిలో దేశవ్యాప్తంగా రూ. 7,465 కోట్ల సైబర్ మోసాలు జరగ్గా అంతకుముందు 2022లో రూ. 2,306 కోట్లను సైబర్ నేరగాళ్లు కొట్టేసినట్లు ఆ రిపోర్ట్ వెలువరించింది. దీన్ని బట్టి చూస్తే ప్రతీ సంవత్సరం భారీగా సైబర్ మోసాలు జరుగుతూనే ఉన్నాయని అర్థం అవుతోంది. అయితే రకరకాల మార్గాల్లో జనాల నుంచి సైబర్ నేరగాళ్లు డబ్బును దోచుకుంటున్నారు. ఈ సైబర్ నేరాలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ పేమెంట్స్ అంటేనే జనాలు భయపడే పరిస్థితి నెలకొందంటే ఏ స్థాయిలో సైబర్ నేరాలు జరుగుతున్నాయో అర్థం అవుతోంది.

### సైబర్ నేరాలకు కారణం అదే!

గత 3 సంవత్సరాలు 2022, 2023, 2024లో సైబర్ నేరాలు పెరిగిపోవడం వాటి వల్ల భారీగా డబ్బు కోల్పోవడానికి ప్రధాన కారణం డిజిటల్ పేమెంట్స్ సంఖ్య పెరగడమేనని సైబర్ నిపుణులు చెబుతున్నారు. మరీముఖ్యంగా యూపీఐ పేమెంట్లు గత కొంతకాలంగా భారీగా పెరిగిపోయాయి. ఒక్క 2025 జూన్ నెలలోనే యూపీఐ ద్వారానే రూ.24.03 లక్షల కోట్ల విలువైన ట్రాన్సాక్షన్లు జరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. గత 10 ఏళ్లలో డిజిటల్ చెల్లింపుల సంఖ్య అమాంతం పెరిగిపోయింది. 2013లో భారతదేశంలో రూ.162 కోట్లుగా ఉన్న డిజిటల్ పేమెంట్ల సంఖ్య.. 2025 జనవరి నాటికి రూ.18,120 కోట్లకు చేరుకున్నాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే డిజిటల్ పేమెంట్స్‌లో సగం చెల్లింపులు భారత్‌లోనే జరగడం గమనార్హం.

### కొవిడ్ వేళ పూర్తిగా డిజిటల్

2019 కరోనా మహమ్మారి సమయంలో మన దేశంలో యూపీఐ, డిజిటల్ పేమెంట్ల సంఖ్య అమాంతం పెరిగిపోయింది. దీనివల్ల మారుమూల గ్రామాలకు కూడా డిజిటల్ పేమెంట్లు చేరేందుకు ఉపయోగపడింది. కరోనా తర్వాత నుంచి చిరువ్యాపారుల వద్ద కూడా స్కాన్ చేసి పేమెంట్లు చేసే విధానాలు భారీగా పెరిగిపోయాయి. అదే సమయంలో సైబర్ నేరగాళ్లు కూడా తమ పంజా విసురుతున్నారు. సైబర్ మోసాలు చేయడంలో మరింత నైపుణ్యాన్ని పెంచుకుని ఆన్‌లైన్ వేదికగా తమ దోపిడీలను మరింత విస్తరించారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డీప్‌ఫేక్ వీడియోలను ఉపయోగించి సెలబ్రిటీలు, బిజినెస్‌మెన్ ఫోటోలు, వీడియోలు, ఆడియోలను తయారు చేసి సైబర్ మోసాలకు పాల్పడటం తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నాయి.

### బ్యాంక్ సంబంధిత సైబర్ మోసాలు

ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు, డిజిటల్ పేమెంట్లు చేయాలంటే ముందుగా బ్యాంక్ అకౌంట్ ముఖ్యం. అన్ని సైబర్ మోసాలకు బ్యాంక్ అకౌంటే కీలకం. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బ్యాంక్ మోసాలు దాదాపు 8 రెట్లు పెరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందులో ప్రైవేట్ బ్యాంకుల వాటా 60 శాతం ఉన్నట్లు పేర్కొన్నాయి. పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల కస్టమర్లు భారీగా డబ్బులు నష్టపోయినట్లు వెల్లడించాయి.

### ఇన్సూరెన్స్ మోసాలు

ప్రస్తుతం డిజిటల్ ఇండియా ప్రచారంలో భాగంగా అన్ని సేవలు అరచేతిలో ఉన్న సెల్‌ఫోన్ల ద్వారానే జరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా ఇన్సూరెన్స్ కంపెనీలు యాప్‌ల ద్వారా కస్టమర్లకు సేవలు అందిస్తుండటంతో ఇదే సైబర్ నేరగాళ్లకు ఒక అస్త్రంగా మారింది. ఇలా ఫేక్ యాప్‌లను తయారు చేసి కస్టమర్ల డబ్బులను దోచేస్తున్నారు.

### పెట్టుబడుల మోసాలు

రూ.లక్ష పెట్టుబడి పెడితే అతి తక్కువ సమయంలోనే వాటిని రూ.10 లక్షలు చేసి చూపిస్తామని పెట్టిన పెట్టుబడికి అధిక లాభాలు వచ్చేలా చేస్తామని చెప్పి మోసాసు చేయడం ఇటీవలి కాలంలో బాగా పెరిగింది. ఇలాంటి పెట్టుబడుల మోసాలపై ప్రభుత్వాలు, పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నా చాలా మంది మోసపోతున్నారు. ఇక పెట్టుబడి మోసాలకు చదువుకున్నవారు, ప్రభుత్వ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా బలి కావడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

### ఫిషింగ్ మెసేజ్‌లు

మీ పేరుతో గిఫ్ట్ వచ్చిందని మీ ఫోన్ నంబర్ భారీగా నగదు బహుమతి గెలుచుకుందని ఫోన్‌లకు ఎస్ఎంఎస్ లేదా వాట్సాప్ ద్వారా లింక్‌లు పంపిస్తారు. పొరపాటున అలాంటి లింక్‌లను క్లిక్ చేయగానే మన ఫోన్‌లో ఉన్న డేటా మొత్తం చోరీ చేసి బ్యాంక్ అకౌంట్ ఖాళీ చేస్తారు.

### ఆన్‌లైన్ మార్కెటింగ్

బ్రాండెడ్ వస్తువులను అతి తక్కువ ధరకు అందిస్తామంటూ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో భారీగా ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటిస్తూ కస్టమర్లను ఆకర్షిస్తారు. అలా డబ్బులు కట్టించుకున్న తర్వాత.. ఎలాంటి వస్తువులు డెలివరీ చేయకుండా వారిని మోసం చేస్తారు.

### సైబర్ నేరాలకు అడ్డాగా సోషల్ మీడియా

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లే టార్గెట్‌గా అమాయకులను సైబర్ నేరగాళ్లు దోచేస్తున్నారు. సైబర్ నేరాలకు ఎక్కువగా వాట్సాప్‌ను ఉపయోగిస్తున్నట్లు వెల్లడైంది. ఒక్క 2024 జనవరిలోనే వాట్సాప్‌లో 15 వేల సైబర్ ఫ్రాడ్ ఫిర్యాదులు నమోదైనట్లు తెలుస్తోంది. వాట్సాప్‌తోపాటు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌ల వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు కూడా ఈ లిస్ట్‌లో ఉన్నాయి. ఇక్కడ మరో పెద్ద సమస్య ఏంటంటే.. తమ ప్లాట్‌ఫామ్‌లలో జరిగే సైబర్ నేరాలకు ఆయా సోషల్ మీడియా కంపెనీలు బాధ్యత వహించకపోవడం. అయితే సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు చట్టాలను ఎప్పటికప్పుడు కఠినతరం చేస్తూనే ఉన్నాయి.

### తెలంగాణలో సైబర్ నేరాలు

తెలంగాణలో జరుగుతున్న సైబర్ మోసాల్లో అత్యధిక బాధితులు ప్రైవేటు ఉద్యోగులే ఉండటం గమనార్హం. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా ఈ ఉచ్చులో చిక్కుకుంటుండటం మరింత ఆందోళనకు గురి చేస్తోంది. ఈ ఏడాది తొలి 6 నెలల్లో తెలంగాణలో సైబర్ నేరాలకు సంబంధించి 37,928 ఫిర్యాదులు వచ్చాయి. వాటి ఆధారంగా సైబర్ పోలీసులు 6,138 కేసులు నమోదు చేశారు. ఈ ఏడాది రూ.681 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు 4,289 మంది ప్రైవేటు ఉద్యోగులను మోసం చేశారు. వీరిలో 782 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా ఉన్నారు. గతేడాదితో పోల్చితే.. ఈ ఏడాది మొదటి 6 నెలల్లో దేశవ్యాప్తంగా 37 శాతం సైబర్ నేరాలు పెరగ్గా తెలంగాణలో 13 శాతం తగ్గినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి.

### ఈ ఏడాదిలో 228 మంది అరెస్ట్

ఈ 2025లో ఇప్పటివరకు 228 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసినట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ శిఖా గోయల్ వెల్లడించారు. వీరిలో 27 మంది మహిళలు ఉన్నారని పేర్కొన్నారు. అరెస్ట్ అయినవారిలో తెలంగాణకు చెందినవారు 93 మంది ఉన్నారని మిగితా వాళ్లు ఇతర రాష్ట్రాలు, దేశాలకు చెందినవారని తెలిపారు.

### సైబర్ నేరాల్లో చిక్కుకోకుండా ఉండటం ఎలా?

- డిజిటల్ ట్రాన్సాక్షన్ల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి.
- బ్యాంక్ వివరాలు, ఓటీపీ, సీవీవీ నంబర్లు, యూపీఐ పిన్, పాస్‌వర్డ్‌లు వంటి పర్సనల్ డేటాను ఎవరితోనూ పంచుకోవద్దు.
- సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో ఆర్థిక లావాదేవీల గురించి చర్చించవద్దు.
- లాటరీ, గిఫ్ట్‌లు వచ్చాయంటూ వచ్చే మెసేజ్‌లు, లింక్‌లను క్లిక్ చేయవద్దు.
- పాస్‌వర్డ్‌లు,సెక్యూరిటీసెట్టింగ్స్‌పక్కాగాఉండేలా చూసుకోవాలి.
- ఎప్పటికప్పుడు పాస్‌వర్డ్‌లను మార్చుకుంటూ ఉండాలి.
- టూ స్టెప్ వెరిఫికేషన్ ఎనేబుల్ చేసుకోవాలి. దీనివల్ల ఎవరికైనా పాస్‌వర్డ్ తెలిసినా.. ఓటీపీ లేకుండా లాగిన్ కాలేరు.
- సోషల్ మీడియా అకౌంట్లను ప్రైవేట్ మోడ్‌లో ఉంచడం బెటర్.
- యాప్‌లు, సాఫ్ట్‌వేర్‌లను ఇన్‌స్టాల్ చేసుకునే విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ప్లే స్టోర్, యాప్ స్టోర్‌ల నుంచి మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- తెలియని నంబర్ల నుంచి వచ్చే ఆడియో, వీడియో కాల్స్‌కు స్పందించవద్దు.

### సైబర్ మోసంలో చిక్కుకుంటే ఏం చేయాలి?

- ఎప్పుడైనా తెలిసీ తెలియక సైబర్ నేరంలో చిక్కుకుంటే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి.
- నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ %ఎఎవతీ-షతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ% లో ఫిర్యాదు చేయాలి.

1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి జరిగిన మోసం గురించి వివరించాలి.
- సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చు.
- ఏ బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు కట్ అయ్యాయో ఆ బ్యాంక్ అధికారులకు సమాచారం అందించాలి.

# బీఆర్ఎస్ నేతల మేడిగడ్డ పర్యటన ఓ రాజకీయ డ్రామా

- మేడిగడ్డ పర్యటనతో బిఆర్ఎస్ నేతలు రైతులను మభ్యపెడుతున్నారు
- అవినీతితో సంపాదించిన ఆస్తులను ప్రభుత్వానికి అప్పగించాలి
- మాజీ జడ్పీటీసీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు : పులి లక్ష్మీపతి గౌడ్



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలో మంగళవారం బోయినిపల్లి మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి లక్ష్మీపతి గౌడ్ నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుల మేడిగడ్డ ప్రాజెక్టు పర్యటన కేవలం రాజకీయ ప్రయోజనం కోసం మాత్రమేనని, తమ పాలనలో జరిగిన అవినీతి బయటపడుతుందనే భయంతోనే కాంగ్రెస్ పై విమర్శలు గుప్పిస్తున్నారని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కమీషన్ల కోసం ఇంజనీర్ల సలహాలు తీసుకోకుండా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఆరోపించారు. ఈ నిర్ణయంతో తెలంగాణ అప్పుల మయం అయ్యిందని విమర్శించారు. మేడిగడ్డ కుంగడమే కాకుండా, సుందిళ్ల ప్రాజెక్టు బుంగపడటంతో అన్నారం, ఎల్లంపల్లి ప్రాజెక్టులకు నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడే ఈ సమస్యలు తలెత్తినా ఎందుకు మరమ్మతులు చేపట్టలేదని ప్రశ్నించారు.కేంద్ర డ్యామ్ సేఫ్టీ అధికారులు మేడిగడ్డలో నీరు నిల్వ ఉంచరాదని స్పష్టం చేశారని, వారి సూచనల కారణంగానే నీటి విడుదలకు అడ్డంకులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. ఈ వాస్తవాలను దాచిపెట్టి బిఆర్ఎస్ నేతలు రైతులను తప్పుదారి పట్టించేందుకు ప్రాజెక్టును సందర్శించారని మండిపడ్డారు."కేసీఆర్ నిజంగా తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కృషి చేసి ఉంటే, అవినీతితో కూడిన ఆస్తులను ప్రభుత్వానికి అప్పగించి ప్రజలకు న్యాయం చేయాలి," అని పులి లక్ష్మీపతి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగుల కనకయ్య,మండల నాయకులు సంబ లక్ష్మీరాజం,పొత్తూరి మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో భారీ వర్షం

సంగారెడ్డి, : సంగారెడ్డి పట్టణంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. గంటకు పైగా భారీ వర్షం కురువవడంతో పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ప్రధాన రహదారి జలమయమైంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. అకస్మాత్తుగా వర్షంతో వాహనదారులు రోడ్డు పక్కకు దుకాణాల ముందుకు చేరారు. కాలనీలోని రోడ్లు కూడా జలమయమయ్యాయి.

## ఇటీవల కురిసిన వర్షాల కారణంగా
# కూలిన పాత ఇల్లు

ఆందోల్,: ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రామచంద్రాపురం ప్రాంతానికి చెందిన సురేష్ నివసిస్తున్న పాత ఇల్లు పూర్తిగా కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఆయన తల్లి, కూతురు గాయపడ్డారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ బాధితుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించరు. ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందేలా చూస్తామని, సంబంధిత అధికారులను కూడా అప్రమత్తం చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
# ఆరోగ్య మహిళా కార్యక్రమం

జహీరాబాద్, : జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం 'ఆరోగ్య మహిళా' కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ కోమలి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంత మహిళల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. మహిళలకు శుభ్రమైన జీవనశైలి పాటించాలని సందేశాన్ని వైద్యులు సూచించారు. గర్భవతులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# డీఈవో కార్యాలయం ముందు సీపీఐ ధర్నా

నారాయణఖేడ్, : బాలికలను వేధించిన ఉపాధ్యాయునిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు రహమాన్ మాట్లాడుతూ సంగారెడ్డిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో తరచుగా ఇలాంటి ఘటన జరుగుతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని కోరారు.

## కాళేశ్వరం కమిషన్‌పై
# పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షణ

గద్వాల, : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ఇంచార్జి బాసుహనుమంతు నాయుడు మంగళవారం మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ భవన్ నుంచి కాళేశ్వరం కమిషన్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వీక్షించారు. అబద్ధపు ప్రచారాలు నిర్వహిస్తూ, ఇచ్చిన హామీలు అమలు చేయక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కాలయపనపై మంత్రి మాట్లాడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# నల్గొండ జిల్లాలో కారు బీభత్సం

నార్కెట్‌పల్లి,: నల్గొండ రోడ్ చౌరస్తా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. పట్టణానికి చెందిన కిరాణా వ్యాపారి అర్ధం సత్యనారాయణ భార్య కృష్ణవేణి తమ షాపు ఎదుట రోడ్డు దాటుతుండగా, వేగంగా దూసుకొచ్చిన స్విఫ్ట్ కారు ఆమెను ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడింది. వెంటనే స్థానికులు కృష్ణవేణిని ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో కారు డ్రైవర్ మద్యం సేవించినట్టు భావిస్తున్నారు. డ్రైవర్ కారుతో సహా ప్రమాదస్థల నుండి పరారయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

## సౌత్‌ఇండియన్ డబ్ల్యూఎఫ్
# ఎస్ కేఓ ఛాంపియన్షిప్‌లో విజేతలు

కోదాడ, : ఖమ్మంలో జరిగిన సౌత్ ఇండియన్ డబ్ల్యూఎఫ్ఎస్‌కేఓ ఛాంపియన్షిప్‌లో కోదాడ విద్యార్థులు ప్రతిభ చూపి అండర్%-%12, 14 ఏజ్ కేటగిరీల్లో 3 గోల్డ్, 3 సిల్వర్, 2 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. వారిని కరాటే మాస్టర్ క్రాంతి కుమార్ అభినందించారు. ఆర్గనైజేషన్ మాస్టర్ కందల సందేశ్ కోదాడకు గౌరవం తీసుకువచ్చిన మాస్టర్ క్రాంతిని ప్రశంసించారు. తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

# గ్యాస్ లీక్ వల్లే పేలుడు

- పేలుడు ధాటికి ఎదురుగా మూసి ఉన్న దుకాణంలో గ్లాస్ ధ్వంసం
- బోర్ వెల్ రావడం వల్ల తగ్గిన ప్రమాద తీవ్రత
- ఇంకా తెలియని మృతుని వివరాలు
- గాయపడ్డ తిరుపతమ్మ
- ప్రమాద సమయంలో మొబైల్ షాపులో ఉన్న దినేష్
- ప్రమాదం నుంచి తప్పించుకున్న ఇద్దరు మహిళలు









మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ పట్టణంలో సోమవారం రాత్రి జరిగిన పేలుడు ఘటనకు గ్యాస్ లీకే కారణమని, గ్యాస్ లీకై ఇల్లంతా నిండిన సమయంలో స్విచ్ ఆన్ చేయడం వల్లే ఈ పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో రోడ్డు మీద నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తికి ప్రమాదం జరిగిన ఇంటి గోడ తగలడంతో మరణించాడు. మృతుని వివరాలు ఇంతవరకు తెలియరాలేదు. జన సంచారం లేని సమయంలో, అదే సమయంలో బోర్ వెల్ వాహనం రావడం వల్ల పెను ప్రమాదం తప్పింది. పేలుడు ఘటన సరిగ్గా రాత్రి 9.39 గంటలకు జరిగింది. ఆ సమయంలో ప్రమాదం జరిగిన ప్రాంతంలో చాలా దుకాణాలు మూసేయాగ మరికొన్ని మూసివేస్తున్నారు. మేడ్చల్ పట్టణంలో ప్రధాన మార్కెట్ కావడం వల్ల ఎప్పుడు జన సంచారం ఎక్కువగా ఉంటుంది. రాత్రి కావడం వల్ల జన సంచారం తగ్గడంతో పాటు పేలుడు సాయంత్రం ఆరు ఏడు గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగి ఉంటే ప్రాణ నష్టం భారీగా జరిగేది. అంతేగాక పేలుడు సమయంలో ప్రమాదం జరిగిన ఇంటి ముందు నుంచి బోర్వెల్ వాహనం వెళ్ళింది. శకలాలు బోర్వెల్ వాహనానికి తగిలాయి. లేకుంటే రోడ్డు మీద వెళ్లే వారికి, ఎదురుగా దుకాణాల వద్ద ఉన్న వారికి తగిలేవి. బోర్ వెల్ వాహనం రక్షణ కవచంగా వచ్చిందని లేకుంటే పెను ప్రమాదం జరిగేదని ఆ ప్రాంత వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు. కొన్ని శకలాలు ఎదురుగా ఉన్న మొబైల్ షాప్ షట్టర్ కు తగలడంతో లోపల అద్దం పగిలిపోయింది. దీనిని బట్టి పేలుడు ఎంత ధాటిగా ఉందో అర్థమవుతుంది.

### కుప్పకూలిన భవనం

పేలుడు దాటికి భవనం కుప్ప కూలింది. ఆ సమయంలో లోపల ఇంట్లో తిరుపతమ్మ ఉన్నారు. ఆమె ఇంట్లోనే గ్యాస్ లీక్ అయింది. గాయాలపాలైన ఆమెను అరగంట తర్వాత స్థానికులు బయటకు తీశారు. ముందు భాగంలో ఒక షెటర్లో పూల దుకాణం బంద్ చేయగా, మొబైల్ షాప్ యజమాని దినేష్ బంద్ చేయడానికి సిద్ధమవుతుండగా ఫోన్ రావడంతో మాట్లాడుతూ అందులోనే ఉన్నాడు. దినేష్ కు స్వల్ప గాయాలయ్యాయి. పక్కన స్టేషనరీ దుకాణంలో పని చేసే రఫిక్ ఇంటికి వెళ్లడానికి రోడ్డు మీదకు రాగా ఆయనకు గాయాలయ్యాయి. పురాతన ఇంటికి ముందు రెండు షీటర్లు, లోపల ఒక పోర్షన్ ఉంది. ఈ నెల 10న ఈ భవనాన్ని కూల్చివేసి పునర్నిర్మానం చేయాలని యజమాని నిర్ణయించాడు. దుకాణదారులను ఖాళీ చేయాలని చెప్పగా, ప్రత్యామ్నాయం చూసుకుంటున్నారు. ఇంతలోనే దుర్ఘటన జరిగింది. తనకు రూ.9 లక్షల నష్టం జరిగిందని మొబైల్ షాప్ యజమాని దినేష్ తెలిపారు. పేలుడు సమయంలో భారీ శబ్దం వచ్చిందని అక్కడ వ్యాపారులు తెలిపారు. ఇద్దరు మహిళలు మొబైల్ షాప్ కు వెళ్దామని నిర్ణయించుకొని మళ్లీ వద్దామని వెళ్లిపోయారు. వారు కొంత దూరం వెళ్ళగానే భారీ శబ్దంతో భవనం కూలిపోయింది. దీంతో వారు వెనుకకు వచ్చి తాము ప్రమాదంలో చిక్కుకునేవారమని అదృష్టవశాత్తు బయటపడ్డామని ఊపిరి పీల్చుకున్నారు.

# మాత,సోదరి రాఖీ తో తన్మయత్వంతో ఏనుగుల తిరుపతి





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) భారతదేశంలో తెలుగు పర్వదినాల్లో అన్నింటి కన్నా అక్కతమ్ముడు ఎదురు చూసేదికేవలం"రాఖీ పండుగ". శ్రావణ మాసంలో పౌర్ణమి రోజు వచ్చేదే "రక్ష బంధన్"దీనిని వాడుక భాషలో "రాఖీ పండుగ"అని కూడా పిలుస్తుంటారు.ఇది సొదరిమణులు,సొదురుల మధ్య బంధాన్ని జరుపుకునే పండుగ.ఆరోజు చెల్లెలు తమ్ముడి మణికట్టుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేస్తారు.రాఖీ :"రఖ్రి"అంటే రక్షించండి అని అర్థం.ఈపర్వదినాన్న సొదరి,సొదరునిమంచి కోరుతూ రాఖీ కడితే,సొదరుడు మాత్రం నీ నీడై నీ వెంటే ఉంటానని వాగ్దానం చేస్తాడు.ఈ నేపథ్యంలో ఈ నెల తొమ్మిదో తేదీన రాబోయే రక్ష బంధన్ సందర్భంగా నిన్న ఉదయం ఓం శాంతి బ్రహ్మకుమారి ఆర్గనైజేషన్ సోదరిమణుల ఆహ్వానం మేరకు ఓల్డ్ బోయిన్ పల్లి మల్లికార్జున కాలనీలో శ్రీ బ్రహ్మకుమారి సమాజ్ వారి కేంద్రంలో ఏర్పాటు చేసిన "రక్షా బంధన్" వేడుకల్లో పాల్గొని బ్రహ్మకుమారి మాత సోదరీమణుల ఆశీస్సులు తీసుకున్న ఓల్డ్ బోయిన్ పల్లి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల తిరుపతి.మాతమాట్లాడుతూ అన్నింటికంటే ఆధ్యాత్మిక జ్ఞానం గొప్పదని మానవ జీవితంలో మానసిక ఒత్తిడి,ఉరుకుల పరుగుల జీవితంలో ఆధ్యాత్మిక చింతన ప్రశాంతమైన జీవితమని గడపడానికి దైవ చింతన అవసరమని ధ్యానం,యోగ పుస్తక పఠనం ద్వారా మనిషి తన జీవితాన్ని సరియైన మార్గంలో దైనందిక జీవితాన్ని గడుపుతూ జీవిత పరమార్థం తెలుసుకునే విధంగా జీవితాన్ని సార్థకం చేసుకోగలరని తెలిపారు.అలాగే బ్రహ్మ సమాజ్ ఆహ్వానం మేరకు రెగ్యులర్ గా బ్రహ్మకుమారి కేంద్రానికి వెళ్లే విధంగా ప్రయత్నిస్తానని తిరుపతి ఈ సందర్భంగా తెలిపారు.

## ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే

# కఠిన చర్యలు తప్పవు

**- జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝూ**
**- యూరియా అధిక వినియోగం రైతులకు నష్టం పై అవగాహన కల్పించాలి**
**- జిల్లాలో ఎరువుల కొరత లేదని కలెక్టర్ స్పష్టం**
**- కోనరావుపేటలో ఎరువుల, పురుగు మందుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు**



**కోనరావుపేట,(ప్రశ్న న్యూస్)** జిల్లాలో ఎరువులు సరిపడా నిల్వలో ఉన్నాయని, కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నం చేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ హెచ్చరించారు. మంగళవారం ఆయన కోనరావుపేట మండలంలో గ్రోమోర్, గౌరీశంకర్ ఫెర్టిలైజర్స్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెంటర్లు, గోదాములను ఆకస్మికంగా పరిశీలించారు.రైతుల అవసరాలు ప్రాధాన్యం రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా నిల్వ ముందుగానే తెప్పించుకోవాలని సూచించారు. ఎన్ని ఎకరాలు సాగు చేస్తున్నారో దాని ప్రకారం ఎరువులు అందించాలని, అధిక యూరియా వాడకం వల్ల పంటలకు కలిగే నష్టాలపై రైతులకు అధికారులు, డీలర్లు స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు.

### ప్రత్యామ్నాయాలపై దృష్టి

యూరియాకు ప్రత్యామ్నాయ మార్గాలు రైతులకు వివరించాలని, ఎరువుల సరఫరా వ్యవస్థను పారదర్శకంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలి, సీసీటీవీ కెమెరాలు లేని గోదాముల్లో వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి క్షేత్రంలో భద్రతా సిబ్బంది అత్యుత్సాహం

**- చట్టాన్ని చేతిలోకి తీసుకున్న ఆలయ చీఫ్ సెక్యూరిటీ అధికారి**
**- భక్తునికి తీవస్థాయిలో దేహశుద్ధి.. వీడియో చిత్రీకరణ**
**- భక్తుల మనోభావాలకు దెబ్బ... ఆలయ ప్రతిష్టకు భంగం**
**- భక్తునిపై దాడిచేసిన కార్తికేయ సీఎస్ఓ,సిబ్బందిని శాశ్వతంగా విధుల్లోంచి తొలగించాలి**





**శ్రీశైలం(ప్రశ్న న్యూస్)** కర్నూలు జిల్లా,ప్రముఖ ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రం శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లిఖార్జున స్వామి క్షేత్రంలో విధులు నిర్వహిస్తున్న"కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్" ముఖ్య భద్రతా అధికారి, తన సిబ్బంది తీరుపై పలువురు భక్తులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. వివరాల్లోకి వెళ్లగా...శ్రీశైలం ఆలయ ప్రాంగణం పరిసర ప్రాంతంలో నార్త్ ఇండియా కు చెందిన ఓ మహిళా భక్తురాలిని ఓ భక్తుడు సెల్ ఫోన్లో ఫోటోలు చిత్రీకరిస్తున్నాడనే నెపంతో ఆలయంలో భద్రతా విధులు నిర్వహిస్తున్న కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థకు చెందిన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సదరు భక్తున్ని పట్టపగలు, భక్తులందరి ముందు బాహాటంగా పిడి గుద్దులు గుద్దుతూ నానా బూతులు తిడుతూ ఎంచక్కా తన సెల్ ఫోన్లో వీడియో చిత్రీకరించి, పలు సామాజిక మాధ్యమాల్లో అప్లోడ్ చేయగా అన్ని సామాజిక మాధ్యమాల్లో సదరు భక్తున్ని కొడుతున్న వీడియో తెగ చక్కర్లు కొడుతోంది. ఈ నేపథ్యంలో పలువురు భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ చట్టాన్ని చేతిలోకి తీసుకొని భక్తున్ని దండించే అధికారాన్ని చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, సిబ్బందికి ఎవరిచ్చారని, ఒకవేళ భక్తులు అసభ్యకరంగా, తప్పులు చేసినట్లయితే పోలీసులకు అప్పగించాలి కానీ చట్టాన్ని చేతిలోకి తీసుకొని భక్తున్ని దారుణంగా కొట్టడం పట్ల భక్తుల మనోభావాలు దెబ్బ తినడమే కాకుండా ఆలయ ప్రతిష్టకు భంగం కలుగుతోందని, భక్తునిపై దాడి చేసిన "కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థ" చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, సిబ్బంది ని శాశ్వతంగా విధుల్లోంచి తొలగించాలని, ఆలయంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు డిమాండ్ చేస్తున్నారు

## ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**- పుట్టిన ప్రతి బిడ్డకు వెంటనే ముర్రుపాలు అందించాలి**
**- బిడ్డకు తల్లిపాలు ఆహారం మాత్రమే కాదు మంచి ఔషధం అనేది గుర్తించాలి**
**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు**




**రాజేంద్రనగర్ ( ప్రశ్న న్యూస్ )** పుట్టిన ప్రతి బిడ్డకు వెంటనే తల్లి ముర్రుపాలు అందించాలని, బిడ్డకు తల్లి అందించే ముర్రుపాలు ఆహారం మాత్రమే కాదు మంచి ఔషధ గుణాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. రంగారెడ్డి జిల్లా తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సమావేశం మందిరంలో మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో మనిషి తప్ప ఏ క్షీర జంతువులు తమ పిల్లలకు ఇతర జంతువుల పాలు పట్టదు అని తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. బిడ్డ పుట్టిన తర్వాత రెండు రోజుల్లో వచ్చు ముర్రుపాలు బిడ్డకు జీవితాంతం రక్షణ కలుగజేసే రక్ష రక్షణ కణాలు కలిగి ఉంటాయని ఇది బిడ్డకు మొదటి టీకా తో సమానమని తల్లిపాలలో మించిన ఆహారం మరొకటి ఉండదని ఆయన అన్నారు. బిడ్డకు తల్లిపాలు ఆహారం మాత్రమే కాదని మంచి ఔషధం అని వివిధ రకాల వ్యాధుల నుండి కాపాడుతుందని తెలిపారు. రోగ నిరోధక శక్తి పెరగడమే కాకుండా బిడ్డ ఎదగడానికి దోహదం చేస్తుందన్నారు. అందుకే కనీసం 6 నెలల పాటు తప్పకుండా తల్లి పాలు పట్టించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. సహజ సిద్ధమైన తల్లిపాలలో యాంటీబయాటిక్స్ విటమిన్లు నాణ్యమైన ప్రోటీన్లు ఒమేగా త్రీ వంటి బిడ్డ మానసిక వికాసానికి తోడ్పడతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. గర్భిణిగా ఉన్నప్పుడే తల్లి పాలు పట్టే విధానం గురించి గర్భవతులకు తెలియజేయాలని ఏఎన్ఎం లకు ఆశాలకు సూచించారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకే కాదు తల్లికి కూడా మేలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్ రాధిక, డాక్టర్ పూనమ్, మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు, డి పి హెచ్ ఎన్ ఓ మన్మధమ్మ, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వయం సహాయక బృందాల సభ్యులు ఆర్థికంగా వృద్ధి చెందాలి

**- ఇందిరా మహిళ శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు**
**- జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝూ**
**- కోనరావుపేట మర్తన్నపేట గ్రామంలో ఎరువులు-విత్తనాలు దుకాణం ప్రారంభం**



కోనరావుపేట ,(ప్రశ్న న్యూస్) ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు పకడ్బందీగా వ్యాపారం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆకాంక్షించారు. ఇందిరా మహిళా కింద కోనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామంలో విశ్వ దర్శనీ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు %ఏ% విత్తనాలు దుకాణాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు,డైరీ యూనిట్,కోడి పిల్లల పెంపకం,ఆర్టీసీ బస్సులు,పెట్రోల్ బంక్,ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు.ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్లు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రహారం శ్రీ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభించాలి

**-జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝూ**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో అభివృద్ధి పనులు ప్రారంభించాలని అధికారులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారంలోని హనుమాన్ ఆలయం వద్ద రూ.31 లక్షలతో ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మంగళవారం ఆలయం వద్ద పరిశీలించి ఆలయ ఈఓ శ్రీనివాస్ కు, అధికారులకు పలు సూచనలు చేశారు. సిరిసిల్ల – కరీంనగర్ ప్రధాన రహదారి మధ్య నుంచి 50 ఫీట్ల దూరం నుంచి ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. టెండర్ ప్రక్రియ ఇటీవల పూర్తి అయిందని కలెక్టర్ వెల్లడించారు.

# టీపీఎస్ రాధాకృష్ణారెడ్డిని వెతికిపెట్టండి : మందాపురం నరేష్

**వెతికి పెట్టాలని కోరుతూ మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు**
**చిరు వ్యాపారులపై చర్యలు తీసుకునే టీపీఎస్ కు పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలు కనిపిస్తలేవా.?**
**ప్రజావాణిలో పిర్యాదు చేసిన పట్టించుకోని వైనం**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డిని వెతికిపెట్టాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మందాపురం నరేష్ మంగళవారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి గత రెండు నెలలుగా మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో కనిపించకపోవడంతో అక్రమ నిర్మాణాలు యాదేచ్ఛగా కొనసాగుతూ ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందన్నారు. కావున అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకొనే విధంగా టీపీఎస్ రాధాకృష్ణారెడ్డిని వెతికిపెట్టాలని మేడ్చల్ ఎస్సై అశోక్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం మందాపురం నరేష్ మాట్లాడుతూ ఏప్రిల్ 17న పురపాలక సంఘం పరిధిలోని కేఎల్ఆర్ వెంచర్ లో ఉన్న పార్కు స్థలాన్ని కబ్జా చేసి కమర్షియల్ షెటర్లు వేస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా పురపాలక సంఘం కమీషనర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సదరు ఫిర్యాదును పరిష్కరించాలని టీపీఎస్ కి కలెక్టరేట్ ఆఫీసు కార్యాలయ అధికారులు ఫార్వర్డ్ చేసినా టీపీఎస్ ఆక్రమణ నిర్మాణంపై చర్యలు తీసుకోలేదన్నారు. పోలీసు ప్రొటెక్షన్ తో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తామని హామీ ఇచ్చి రెండు నెలలు గడుస్తున్న సదరు నిర్మాణంపై పట్టించుకోవడంలేదన్నారు. చిరు వ్యాపారులపై చర్యలు తీసుకునే టీపీఎస్ రాధాకృష్ణారెడ్డికి పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

**- వర్షాకాల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలి**
**- వైద్యులు అప్రమత్తం గా ఉండాలి**
**- యూరియా అమ్మకం సజావుగా సాగాలి**
**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**


**జనగామ( ప్రశ్న న్యూస్)** మంగళవారం ఘనపూర్ లోని తెలంగాణ సాంఘిక ఆశ్రమ పాఠశాల/ హాస్టల్ ను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారుఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్లో సానిటేషన్ నిర్వహణ,అలాగే వంటగదిని పరిశీలించారు వర్షాకాల నేపథ్యంలో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, వర్షపు నీరు ఎక్కడ ఆగకుండా చూడాలన్నారు పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలన్నారు వంటగదిని పరిశీలిస్తూ... వంటకు ఉపయోగించే ప్రతి వస్తువు నాణ్యతతో ఉండాలని, తాజా కూరగాయలను మాత్రమే వాడాలని..మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలన్నారు వంట కి ముందు, ఆ తరువాత కూడా వంటగది ని నీట్ గా కడిగి పెట్టి నీట్ గా పెట్టుకోవాలన్నారు అనంతరం 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వంద శాతం ఉత్తీర్ణత వచ్చేలా కష్ట పడాలన్నారు ఇబ్బంది గా ఉండే సబ్జెక్ట్ లా మీద మరింత ఫోకస్ పెట్టి చదవాలన్నారు ఎలాంటి మొహమాటం లేకుండా అర్థం కానీ పాఠాలను ఉపాధ్యాయులను అడిగి డౌట్స్ క్లియర్ చేసుకోవాలన్నారు కంప్యూటర్ క్లాస్ రూమ్ లో ఉన్న విద్యార్థులు ఏం నేర్చుకుంటున్నారు... ఎలా నేర్చుకుంటున్నారని కలెక్టర్ పరిశీలించారు అనంతరం సిహెచ్సి ని సందర్శించి ఓపి రిజిస్టర్లు, సిబ్బంది రిజిస్టర్లు పరిశీలించారుసీజనల్ వ్యాధుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు ఓపి కొచ్చే ప్రతి పేషెంట్ కి మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా పరీక్షలు జరపాలన్నారు ముందస్తుగా మెరుగైన వైద్యం అందించాలన్నారు.ఇన్ పెషేంట్ వార్డ్ ను సందర్శించి వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ లు అందుబాటులో ఉంటున్నారా మందులు సమయానికి ఇస్తున్నారా అని పెషేంట్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంనీ (పి ఏ సి ఎస్) తనిఖీ చేసి పలు సూచనలు చేసారు.ఒకే రైతు గనుక రిపీటెడ్ గా వచ్చినట్లయితే వారిని గుర్తించి డాక్యుమెంట్స్ పరి శీలించి వెరిఫై చేసిన తరువాతనే వారికి యూరియా ఇవ్వాల్సిం దిగా సూచించారు.జిల్లాలో యూరియా సరిపడ ఉందని ఎక్కడ కూడా కొరత అనేది లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవస రం లేదని తలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా గిరిజన సంక్షేమ





అధికారిని,తహసీల్దార్,వైద్య,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## ఎథికల్ హాకింగ్ కోర్సుల్లో
# శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గల సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్ కోర్సుల్లో శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ విమలా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 21వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్: 7893141797.

## తెలంగాణ ఫుడ్స్ యూనియన్ అధ్యక్షుడిగా జనక్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక



**నాచారం(ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఫుడ్స్ కార్మిక యూనియన్ ఎన్నికల్లో అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర కనిసవేతనాల మండలి చైర్మెన్ ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫుడ్స్ టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. అనంతరం లో అధ్యక్షుడు జనక్ ప్రసాద్ తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుధర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ ఎండి దస్తగిరి, శేఖర్ రెడ్డి, బిఎంఎస్ మల్లారెడ్డి, ఈ. నరసింహ, యూ. కృష్ణారెడ్డి ఎం. రాజు తదితరులు పాల్గొన్నారు

## వన మహోత్సవంతో తెలంగాణ
# రాష్ట్రంలో మరింత పచ్చదనం



**నాచారం(ప్రశ్న న్యూస్)** వన మహోత్సవంతో తెలంగాణ రాష్ట్రంలో మరింత పచ్చదనం పెరుగుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మాజీ సైనికుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నాచారం డివిజన్లో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పరమేశ్వర్ రెడ్డి మొక్కలను నాటి అనంతరం కాలనీవాసులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. 79 వేల మొక్కలను నాటేందుకు సిద్ధమైన మాజీ సైనికులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సూచన మేరకు 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 30 వేల మంది మాజీ సైనికులు జిహెచ్ఎంసి పరిధిలో 79 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, నాచారం డివిజన్ కాంగ్రెస్ నాయకులు, ఎస్ ఎస్ ఎస్ యువసేన సభ్యులు పాల్గొన్నారు

## గొల్లపల్లిలో జిల్లా కలెక్టర్
# సందీప్ కుమార్ ఝా పర్యటన

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా



**కోనరావుపేట,(ప్రశ్న న్యూస్)** కోనరావుపేట మండలంలోని మర్తన్నపేట పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో కలకుంట్ల రమణ నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటిని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఇంటి నిర్మాణం త్వరితగతిన జరుగుతుండడంపై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేసి, రమణను అభినందించారు. ఇప్పటికే బేస్ మేట్, రూఫ్ లెవెల్ వరకు పనులు పూర్తి చేసి రూ.2 లక్షలు లబ్ధిదారు బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు తెలిపారు. ఆర్‌సీ లెవెల్ పూర్తి కావడంతో చివరి చెల్లింపుకు హౌసింగ్ అధికారులకు చర్యలు తీసుకోవాలని సూచించారు.పర్యటన సందర్భంగా రమణ తన భర్తకు కంటి సమస్య ఉందని కలెక్టర్‌కు విన్నవించగా, ఆయన సిరిసిల్లలోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## కీసర సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన
# దమ్మైగూడ నాయకులు



**కీసర(ప్రశ్న న్యూస్)** కొత్తగా కీసర పోలీస్ స్టేషన్లో సీఐ ఆంజనేయులు బాధ్యతలు స్వీకరించిన కీసర సిఐని మర్యాదపూర్వకంగా కలిసిన దమ్మాయిగూడ పట్టణ నాయకులు. తెలంగాణ పోలీస్ శాఖలో బదిలీల పర్వంలో కీసర సీఐగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఆంజనేయులను దమ్మైగూడ పట్టణ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. దమ్మాయిగూడ పట్టణ ప్రజలు కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో మంచి వాతావరణం లో ప్రజలు జీవించేలా పోలీస్ శాఖ నిరంతరం ప్రజల కోసం పాటుపడుతుందని ప్రజలు పోలీస్ శాఖకు అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామని మా వంతు బాధ్యతగా పోలీసులకు సహకరిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. కీసర మండల పోలీస్ స్టేషన్ లో కొత్తగా సీఐ బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులు కీసర మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని నాయకులుగా మా బాధ్యత ఎప్పుడూ పోలీస్ శాఖకు అందిస్తామని దమ్మైగూడ పట్టణ నాయకులు తెలిపారు.

# జర్నలిస్ట్ అక్రమ నిర్బంధంపై సీపీకి ఫిర్యాదు

- శాంతిభద్రతల పరిరక్షణలో జర్నలిస్టుల సహకారం అవసరం
- మెరుగైన సమాజం కోసం కలసి పని చేయాలి సీపీ సీవీ ఆనంద్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఛోటా న్యూస్ యాప్ పైన కేసును నమోదు చేయడంపైన, అదే విధంగా సికింద్రాబాద్ బిగ్ టీవీ జర్నలిస్టు నర్సింగ్ రావును అన్యాయంగా నిర్బంధించడంపై జర్నలిస్టులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్టులు, నార్త్ జోన్ జర్నలిస్టుల ప్రతినిధి బృందం, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీ స్పందిస్తూ కేసును తొలగిస్తామని హామీ నివ్వడంతో పాటు మరొక్కసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. సీపీ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసుల పాత్రతో పాటు జర్నలిస్టుల సహకారం కూడా ఎంతైనా అవసరమని తెలిపారు. వార్తా ప్రసారంలో సమ్యమానం పాటించాలని, వీడియోల ప్రసారంలోను సున్నితమైన అంశాల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ వాస్తవాల ఆధారంగా ప్రచురించిన చోటా న్యూస్ అప్‌పై ఇలా క్రిమినల్ కేసు నమోదు చేయడం మీడియా స్వేచ్ఛను హరించడమేనని సీపీ దృష్టికి తీసుకువచ్చారు. ఇకపై ఇటువంటి సంఘటనలు పునరావృతం చూడాలని కోరారు. సీపీ స్పందన పట్ల జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలు ప్రముఖ మీడియా సంస్థల ప్రతినిధులు గోపి యాదవ్, నగేష్, కునాల్, సురేష్, రత్న కుమార్, రాఘవ, ప్రవీణ్, నార్త్ జోన్ జర్నలిస్టులు రమేష్, నర్సింగ్, శ్రీకాంత్, బాలకృష్ణ, నరేష్, వంశీ, వాసు, మల్లికార్జున్, శ్రీనివాస్, భాగ్యనగర్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం, ప్రధాన కార్యదర్శి చందు, పాల్గొన్నారు.

## కరాటేలో ఒకినావ స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారుల ఘనత

- 20 బంగారు, 8 వెండి, 12 కాంస్య పతకాలు
- ఫౌండర్ అబ్దుల్ మన్నాన్ హర్షం వ్యక్తం



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** సిరిసిల్ల పట్టణంలోని ముస్లిం షాదిఖానలో ఈ నెల 3వ తేదీన గోజు రోయ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ స్థాయి కరాటే పోటీల్లో వేములవాడకు చెందిన ఒకినావ స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారులు అత్యంత ప్రతిభను కనబరిచారు.ఈ పోటీల్లో పాల్గొన్న 40 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి 20 బంగారు, 8 వెండి, 12 కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారని జిల్లా ఒకినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్,సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నాన్ తెలిపారు.విజేతలను సీనియర్ మాస్టర్లు కె. వసంత్ కుమార్, అక్బర్ ఖాన్, జిల్లా కరాటే మాస్టర్లు ఆర్. విజయ్, నేరెళ్ల శ్రీధర్ గౌడ్, రామకృష్ణ,కనకయ్య, కనకరాజు అభినందించారు. ఈ విజయోత్సవంలో జిల్లా కోచ్‌లు ఎం. తిరుపతి, కే. రాజశేఖర్, అర్జున్ సింగ్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఓ.సి మంజూరులో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషి



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన రాముల దుర్గయ్య అనే వ్యక్తి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి రాగానే వెంటనే స్పందించారు. తక్షణమే నిమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బందితో చర్చలు జరిపి రోగికి ప్రత్యేక చికిత్స అందించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం నుండి రూ.75,000 ఆర్థిక సహాయం ఎల్.ఓ.సి రూపంలో మంజూరు చేశారు.ఈ సాయంతో బాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం
# మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా ఉండడానికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నాం
- మేడ్చల్ నియోజకవర్గంలో 40 వేల రేషన్ కార్డులు అందజేశాం మరో 60 వేల కార్డులు అందజేస్తాం
- గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో చెప్పులరిగేలా తిరిగిన రేషన్ కార్డులు ఇవ్వలేదు
- బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అనే తేడా లేకుండా లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం
- రేషన్ కార్డు ఆరోగ్య శ్రీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాన ఆధారం
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ఐటీ, పురపాలక శాఖ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మేడ్చల్ పురపాలక శాఖ పరిధిలోని ఓ పంక్షన్ హాల్ లో నియోజకవర్గంలోని ఐదు మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరితో కలిసి అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని అన్నారు. పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా ఉండడానికి రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందచేస్తున్నామని తెలిపారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 వేల రేషన్ కార్డులు అందజేశామని మరో 60 వేల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని అవి పూర్తి కాగానే లబ్ధిదారులకు అందిస్తామన్నారు. లక్ష మంది రేషన్ కార్డులో చేర్పులు చేపడుతున్నట్లు తెలిపారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో మీ సేవల చుట్టూ చెప్పులరిగేలా తిరిగిన రేషన్ కార్డులు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యామని ఇంకా ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అనే తేడా లేకుండా అందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసి వారిని సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డు ఆరోగ్య శ్రీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాన ఆధారం అని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర జంగయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్డీఓ వెంకటఉపేందర్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ జిల్లా సివిల్ సప్లై అధికారి సంధ్య, సివిల్ సప్లై డీటీ శ్రీపాల్, మేడ్చల్ తహసీల్దార్ వీరనాల భూపాల్, మేడ్చల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి, పురపాలక శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ పురపాలక సంఘం అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ యాదవ్, మండల అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిషల సురేందర్ ముదిరాజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలమల్లేష్, నారెడ్డి కొండల్ రెడ్డి, పి.లక్ష్మణ్ రావు, సద్ది ప్రకాష్ రెడ్డి, దుద్దు సంజీవ రావు, షేక్ సాలం, విఘ్నేశ్వర్ రెడ్డి, సల్ల వెంకటేష్ యాదవ్, కొమ్ము సుధాకర్, భవానివెంకటేష్ లతో పాటు ఆయా గ్రామాల అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో
# మెడిసిటీ నర్సింగ్ విద్యార్థుల ప్రతిభ



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)**సంగారెడ్డిలో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీ బాల్ పోటీలలో మెడిసిటి కాలేజీ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు విశేష ప్రతిభ చూపి ఘన విజయం సాధించారు. తెలంగాణ నర్సింగ్ అసోసియేషన్ ప్రతి ఏటా నిర్వహించే రాష్ట్ర స్థాయి వాలీ బాల్ పోటీలలో మహమ్మద్ కైఫ్



నాయకత్వంలో మెడిసిటి కాలేజీ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు ట్రోఫీ సాధించారు. ఈ నెల 2 న సంగారెడ్డిలోని యం యన్ ఆర్ మెడికల్ కాలేజీ ఆవరణలో జరిగిన ఫైనల్స్ లో విజయం సాధించి మెడిసిటీ తెలంగాణా నర్సింగ్ కౌన్సిల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్. విద్యులత చేతుల మీదుగా ట్రోఫీ అందుకొన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్, ప్రొఫెసర్ శివరామకృష్ణ డైరెక్టర్ డా. సి మల్లికార్జున రెడ్డి, మెడిసిటీ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. హైమావతి, శ్రీరాముల కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, కోచ్ జి శివారెడ్డి లు అభినందించారు. ఈ సందర్భంగా ప్రొఫసర్ శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువులలోనే కాకుండా తమకు ఇష్టమైన కార్యకలాపాలలో కూడా ప్రతిభ కనపరచడానికి ముందంజలో ఉండాలని సూచించారు. ఆటల ద్వారా ఆరోగ్యమే కాకుండా మంచి నాయకత్వ లక్షణాలు కూడా పెంపొందుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శివరామకృష్ణ, ప్రెసిడెంట్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ – డా. సి మల్లికార్జున రెడ్డి, డైరెక్టర్ అకడమిక్స్, షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ – డా. హైమావతి శ్రీరాముల, ప్రిన్సిపాల్ ,మెడిసిటీ నర్సింగ్ కళాశాల – జి శివారెడ్డి, కోచ్, కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ తో పాటూ మహమ్మద్ కైఫ్ తదితరులు పాల్గొన్నారు

# ఉస్తాద్ భగత్‌సింగ్ సెట్‌ను ముట్టడించిన సినీ కార్మికులు




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మరో లేటెస్ట్ మూవీ ఉస్తాద్ భగత్‌సింగ్ ను సినీ కార్మికులు అడ్డుకున్నారు. అన్నపూర్ణ ఏడెకరాల స్టూడియోలో వేసిన సెట్ లో ఈ సినిమా షూటింగ్ సోమవారం ప్రారంభం కావాల్సి ఉంది. ముంబై డాన్సర్స్‌తో రిహార్సెల్ షెడ్యూల్‌లో ఉంది. పవన్ స్టూడియోలో ఉన్నారని తెలుసుక్ను ఫెడరేషన్ సభ్యులు ఆయన్ను కలిసేందుకు ప్రయత్నం చేశారు. అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొనడంతో నిర్మాత చెర్రితో ఫెడరేషన్ ఎంప్లాయిస్ వాగ్వాదానికి దిగారు. దీంతో ఉస్తాద్ భగత్‌సింగ్ షూటింగ్ ఆగిపోయింది. మరోవైపు ఫెడరేషన్ ఆఫీస్‌ను సినీ కార్మికులు ముట్టడించారు. రోజువారి వేతనాలు పెంచాలంటూ డిమాండ్ చేశారు. ఫెడరేషన్ సభ్యులు 30 శాతం వేతనాల పెంపు విషయాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు చేశారు. 30 శాతం వేతనాలు పెంచితే కానీ షూటింగ్స్‌లో సినిమా కార్మికులు పాల్గొనరని ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆదివారం జరిగిన సర్వ సభ్య సమావేశంలో నిర్ణయం తీసుకోగా... ఈ నిర్ణయాన్ని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ తప్పు పట్టింది. ఛాంబర్ కార్యదర్శి కె.ఎల్. దామోదర్ ప్రసాద్ పేరుతో ఓ లేఖ మీడియాలో హల్‌చల్ చేసింది. 'ఫెడరేషన్ పక్షపాతంగా 30 శాతం వేతనాల పెంపునకు డిమాండ్ చేస్తోంది. ప్రస్తుత చట్టాల ప్రకారం నైపుణ్యం ఉన్నవారికి, లేని వర్కర్లకు మనం ఇప్పటికే కనీస వేతనాల కంటే ఎంతో ఎక్కువ చెల్లిస్తున్నాం. ఫెడరేషన్ తీసుకున్న నిర్ణయంతో నిర్మాతలకు భారీ నష్టం జరుగుతుంది. సమస్య పరిష్కారం కోసం ఛాంబర్ సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతోంది. ఈ సందర్భంగా నిర్మాతలు స్వతంత్ర చర్యలు , సంఘాలతో ప్రత్యేక ఒప్పందాలు చేసుకోకూడదు. ఛాంబర్ ఇచ్చే మార్గదర్శకాలను కచ్చితంగా అనుసరించాలి. శాశ్వత పరిష్కారం కోసం మెరుగైన భవిష్యత్తు కోసం మనమంతా ఐక్యతతో ఉండాలి' అని నిర్మాతలను ఉద్దేశించి రాశారు. ఈ గొడవలతో ఉస్తాద్ భగత్‌సింగ్ షూటింగ్ కు మధ్యలోనే బ్రేక్ పడింది.

## ఓన్లీ ట్రెడిషనల్ లుక్స్ ఆషికా స్టయిల్ అదే !

కల్యాణ్ రామ్ నటించిన అమిగోస్ మూవీతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయింది ఈ కన్నడ భామ ఆషికా రంగనాథ్. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ 2,3 సినిమాల్లో నటించింది. నా సామి రంగా, మిస్ యూ చిత్రాల్లో యాక్ట్ చేసింది. మూవీల్లో నటిస్తూనే సోషల్ మీడియాలో మాత్రం... ట్రెడిషనల్ లుక్స్ తో ఫోటోలు పెడుతోంది... వాటిల్లో మాత్రం ఎవరి కోసమో ఎదురు చూస్తున్నట్టు ఫోజులు పెడుతోంది... యూత్ క్రష్ గా మారిపోయిన ఆషికాకు మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుందాం...



## 'బాలయ్య' సినిమాపై కొత్త గాసిప్ ?



నటసింహం బాలయ్య వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ వంటి సినిమాలతో వరుస హిట్లు అందుకుని ఫుల్ ఫామ్ లో ఉన్నారు. ప్రస్తుతం బోయపాటి శ్రీనుతో 'అఖండ-2' సినిమా చేస్తున్నాడు. అలాగే, గోపీచంద్ మలినేని, బాలయ్యతో మరో మూవీ చేస్తున్నాడు. గోపీచంద్ మలినేని ఈ సినిమాకి సంబంధించిన మొత్తం స్క్రిప్ట్ ను పూర్తి చేసాడట. ఈ సినిమాలోని కీలక పాత్రల కోసం ఓ తమిళ హీరోని తీసుకొవాలని చూస్తున్నారు.

వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ సినిమాని నిర్మించనున్నారు. ఆమధ్య ఈ మూవీపై గోపీచంద్ మలినేని సోషల్ మీడియాలో ఓ పోస్ట్ కూడా పెట్టారు. "గాడ్ ఆఫ్ మాసెస్ ఈజ్ బ్యాక్.. ఈసారి మా గర్జన మరింత గట్టిగా ఉండనుంది. బాలకృష్ణతో కలిసి మరోసారి వర్క్ చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఇది చరిత్రలో నిలిచిపోయే చిత్రం కానుంది" అని తన పోస్ట్ లో తెలిపారు. నందమూరి బాలకృష్ణ నటించనున్న 111 ప్రాజెక్ట్ ఇది. దీంతో ఈ సినిమాపైనే మంచి హైప్ ఉంది.

## జాతీయ అవార్డుల తీరుపై అసహనం



జాతీయ అవార్డులు ప్రకటించినపుడల్లా.. కొన్ని పురస్కారాల విషయంలో విమర్శలు, అభ్యంతరాలు వ్యక్తం కావడం మామూలే. ఐతే ఈసారి విమర్శలు కాస్త ఎక్కువగానే వచ్చాయి. ముఖ్యంగా ఉత్తమ నటుడి పురస్కారాన్ని 'జవాన్' సినిమాలో నటనకు గాను షారుఖ్ ఖాన్‌కు కట్టబెట్టడం మీద సర్వత్రా వ్యతిరేకత వచ్చింది. షారుఖ్ గొప్ప నటుడే అయినా.. తన కెరీర్లో అద్భుతంగా పెర్ఫామ్ చేసిన వేరే సినిమాలకు వదిలేసి.. 'జవాన్' లాంటి మామూలు చిత్రానికి అవార్డు ఇవ్వడమే చాలామందికి రుచించలేదు. పైగా పోటీలో ఉన్న నటుల పెర్ఫామెన్స్‌తో పోలిస్తే.. 'జవాన్'లో షారుఖ్ నటన సాధారణం అనే చెప్పాలి. ఎక్కువమంది జాతీయ అవార్డు వస్తుందని అంచనా వేసింది 'ది గోట్ లైఫ్: ఆడుజీవితం'లో పృథ్వీరాజ్ సుకుమారన్ చేసిన నజీబ్ పాత్రకే. అందులో జీవనోపాధి కోసం గల్ఫ్‌కు వెళ్లి అక్కడ గొర్రెల కాపరిగా మారిన వ్యక్తిగా పృథ్వీరాజ్ అత్యద్భుతంగా నటించాడు. కానీ ఈ పాత్రకు అవార్డు రాలేదు. పృథ్వీరాజ్‌కు అవార్డు రాకపోవడం మీద సీనియర్ నటి ఊర్వశి ఓపెన్‌గా జ్యూరీ తీరును ఎండగట్టేశారు. తెలుగు వారికి కూడా బాగా పరిచయం ఉన్న ఈ లెజెండరీ యాక్టర్.. తాజాగా ప్రకటించిన జాతీయ అవార్డుల్లో 'ఉల్లొలుకు' చిత్రానికి గాను ఉత్తమ సహాయ నటిగా ఎంపికైంది. అయినా సరే.. ఆమె పృథ్వీరాజ్ విషయంలో జరిగిన అన్యాయంపై గళం విప్పింది. నజీబ్ పాత్ర సామాన్యమైంది కానీ.. దాని కోసం పృథ్వీరాజ్ ప్రాణం పెట్టి పని చేశాడని.. ఒళ్లు హూనం చేసుకుని నటించాడని.. ఆ పాత్ర వెనుక నాలుగైదేళ్ల కష్టం దాగి ఉందని ఆమె పేర్కొంది.

## ఆ సినిమా ఎందుకు ఆగిందంటే?

'మళ్ళీ రావా' లాంటి మంచి సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు గౌతమ్ తిన్ననూరి. ఫాంలో లేని సుమంత్‌తో ఆ సినిమా తీసి హిట్టు కొట్టడంతో తనకు మంచి గుర్తింపు వచ్చింది. ఇక నానితో చేసిన 'జెర్సీ' ఎంత గొప్ప సినిమాగా పేరు తెచ్చుకుందో తెలిసిందే. ఆ సినిమాతో అతడికి డిమాండ్ పెరిగి.. ఏకంగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో సినిమా చేసే అవకాశం అందుకున్నాడు. వీరి కలయికలో సినిమాకు దాదాపు అంతా సిద్ధమైనట్లే కనిపించింది. కానీ కొన్ని నెలల ప్రయాణం తర్వాత.. ఈ ప్రాజెక్టును గౌతమ్, చరణ్ క్యాన్సిల్ చేసుకున్నారు. మరి ఏమైందన్నది ఎవరికీ తెలియదు. తర్వాత విజయ్ దేవరకొండతో 'కింగ్డమ్'ను మొదలుపెట్టాడు గౌతమ్. చరణ్ రిజెక్ట్ చేసిన కథనే విజయ్‌తో గౌతమ్ తీశాడని ఒక టైంలో వార్తలు వచ్చాయి.కానీ అది నిజం కాదని తర్వాత తేలింది.

తాజాగా ఒక ఇంటర్వ్యూలో గౌతమ్ సైతం ఈ విషయాన్ని ధ్రువీకరించాడు. చరణ్‌కు తాను చెప్పిన కథ వేరని.. విజయ్‌తో తీసింది వేరే కథ అని అతను స్పష్టం చేశాడు. చరణ్‌తో సినిమా ఎందుకు వర్కవుట్ కాలేదో కూడా అతను వెల్లడించాడు. ముందు గౌతమ్ చెప్పిన ఒక లైన్ నచ్చి చరణ్ సినిమాకు అంగీకారం తెలిపాడట. ఐతే ఆ ఐడియాతో కథను రెడీ చేశాక.. అది చరణ్‌కు కరెక్ట్ కాదని తనకే అనిపించి ఆ కథను ఆపేశానని గౌతమ్ వెల్లడించాడు. చరణ్‌తో సినిమా చేయడం అన్నది గొప్ప అవకాశమని.. ఆ ఛాన్స్ వచ్చింది కదా అని హడావుడిగా ఏదో ఒకటి తీసేయడం కరెక్ట్ కాదనిపించిందని గౌతమ్ తెలిపాడు.



## వాస్తవ సంఘటనల ఆధారంగా..



ఆకుల అఖిల్, దర్శిక మీనన్, చిత్రం శ్రీను, గడ్డం నవీన్, చిట్టిబాబు, రేవతి ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం బాలుగాడి లవ్ స్టోరీ. ఆకుల భాస్కర్ సమర్పణలో భామ క్రియేషన్స్ పతాకంపై ఆకుల మంజుల నిర్మిస్తున్న ఈ చిత్రంతో యల్. శ్రీనివాస్ తేజ్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఈ సినిమా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆగస్ట్ 8న విడుదల కాబోతోంది. ఈ సినిమాను 'సిల్వర్ స్క్రీన్' గణేష్ భారీగా రిలీజ్ చేయబోతున్నారు. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులతో పాటు జర్నలిస్ట్ ప్రభు, కిషోర్ దాస్, వినోద్ చౌదరి, మహేంద్రనాథ్, మేఘన, మానిక్, తల్లాడ సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ఆకుల భాస్కర్ మాట్లాడుతూ నిజ జీవితంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకొని దర్శకుడు ఎల్.శ్రీనివాస్ తేజ్ ఈ సినిమాను తెరకెక్కించడం జరిగిందని తెలిపారు. దర్శకుడు ఎల్. శ్రీనివాస్ తేజ్ మాట్లాడుతూ ఈ సినిమాలో కామెడీ, లవ్, యాక్షన్.. ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయని అన్నారు.

## 'ఎన్టీఆర్ - హృతిక్ రోషన్' మధ్య హ్యాష్ ట్యాగ్ వార్ !



'ఎన్టీఆర్ - హృతిక్ రోషన్' కాంబోలో రాబోతున్న మోస్ట్ వాంటెడ్ పాన్ ఇండియా మల్టీస్టారర్ 'వార్ 2' పై దేశవ్యాప్తంగా భారీ హైప్ ఉంది. అయితే ఇప్పుడు ఎక్స్ లో హీరోల మధ్య హ్యాష్‌ట్యాగ్ యుద్ధం ఆడియన్స్ కు మరింత ఇంట్రెస్ట్ పెంచుతోంది. హృతిక్ రోషన్ తన ట్విట్టర్‌లో 'మళ్లీ యుద్ధ రేఖలు పడ్డాయి. హ్యాష్ ట్యాగ్ అన్నింటికంటే ముందే చెబుతోంది! ప్రతి అప్ డేట్, ప్రతి సీక్రెట్ కోసం HrithikvsNTR హ్యాష్ ట్యాగ్ ను ఫాలో అవ్వండి. ఇక్కడ నుంచే యాక్షన్ మొదలవుతోంది!" అంటూ ఎన్టీఆర్‌ను ట్యాగ్ చేస్తూ హృతిక్ పోస్ట్ పెట్టాడు. హృతిక్ పోస్ట్ చూసిన ఎన్టీఆర్ రీపోస్ట్ చేస్తూ.. War2 అప్‌డేట్స్ కావాలా, స్పెషల్ విషయాలు తెలుసుకోవాలా ? హే హృతిక్ సర్, మనిద్దరం ఈ విషయంలో మాట్లాడుకున్నాం! ఇకమీదట ఒకే ఒక్క హ్యాష్‌ట్యాగ్: NTRvsHrithik. అందరూ వెయిట్ చేయండి, ఎందుకంటే ఈ యుద్ధం ఇప్పుడే మొదలైంది!" అని పోస్ట్ పెట్టాడు. ఎన్టీఆర్ పోస్ట్ కి హృతిక్ తిరిగి కౌంటర్ ఇస్తూ.. 'బాగుంది ఎన్టీఆర్ గారు! కానీ హ్యాష్‌ట్యాగ్ HrithikvsNTR. ఇది కాంప్లికేట్ చేయకండి, సరే ?' అంటూ హృతిక్ స్పందించాడు. ఎన్టీఆర్ మరోసారి స్పందిస్తూ.. 'హృతిక్ సర్, NTRvsHrithik అనే హ్యాష్‌ట్యాగ్ చాలా బావుంది. ఇప్పుడే నాకు విజయం వచ్చిందని అనుకుందాం!" అంటూ పోస్ట్ పెట్టాడు. మొత్తానికి ఇద్దరి మధ్య హ్యాష్ ట్యాగ్ ఫైట్ మాస్ లెవెల్‌లో సాగింది. ఈ హ్యాష్ టాగ్ వార్ తో ఈ సినిమాపై ఇంకా బజ్ పెరిగింది

## మృణాల్, ధనుష్ మధ్య ఏం జరుగుతోంది..?

సినీ ఇండస్ట్రీలో ఎప్పటికప్పుడు డేటింగ్ వార్తలు వైరల్ అవుతూనే ఉంటాయి. ఇప్పుడు కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, హీరోయిన్ మృణాల్ ఠాకూర్ రిలేషన్ షిప్ లో ఉన్నట్లు పుకార్లు చక్కర్లు కొడుతున్నాయి. దీంతో ఈ మ్యాటర్ కోలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది. ధనుష్.. ఐశ్వర్య రజినీకాంత్ తో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. ధనుష్ తన పర్సనల్ లైఫ్ విషయంలో సీక్రెసీ మెయింటైన్ చేస్తుంటారు. అయితే ఇప్పుడు మృణాల్ తో డేటింగ్ లో ఉన్నారని రూమర్స్ వస్తున్నాయి. ఈమధ్య మృణాల్ ఠాకూర్ పుట్టిన రోజు వేడుకలో ధనుష్ ఆమెతో క్లోజ్ గా ఉండటం తర్వాతే ఈ రూమర్స్ మొదలయ్యాయి. ఆ తర్వాత పార్టీలు, మీటింగ్స్ లో ఇద్దరు కలిసి కనిపించారు. రీసెంట్ గా తన బాలీవుడ్ మూవీ తేరే ఇష్క్ మే మూవీలో నటిస్తున్న ధనుష్.. కృతి సనన్, తమన్నా, మృణాల్ ఠాకూర్ తో ఓ పార్టీలో సందడి చేశారు. మృణాల్ కు ఆ సినిమాతో సంబంధం లేకపోయినా.. పార్టీలో పాల్గొనడంతో హాట్ టాపిక్ గా మారింది. ఆ తర్వాత ధనుష్.. మృణాల్ ఠాకూర్ నటించిన సన్ ఆఫ్ సర్దార్ 2 సెలబ్రిటీ ప్రీమియర్ కు హాజరయ్యారు. దీంతో మృణాల్ ఠాకూర్ తో ధనుష్ డేటింగ్ రూమర్స్ మరింతగా ఊపందుకున్నాయి. త్వరలోనే ఓపెన్ అవుతారని టాక్ వినిపిస్తోంది. అయితే కొంతమంది పెయిర్ సూపర్ గా ఉందని కామెంట్స్ పెడుతుండగా.. మరికొందరు మాత్రం ఫ్రెండ్స్ అయ్యి ఉంటారని అంటున్నారు. దీనిపై ఇప్పటివరకు ఇద్దరూ స్పందించలేదు.



# ఆటో బోల్తా విద్యార్థికి తీవ్ర గాయాలు

**- కుక్క అడ్డురావడంతో జరిగిన ప్రమాదం**



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) ఆటో బోల్తా పడి ఓ విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. కుక్క అడ్డుగా రావడంతో సడెన్ బ్రేక్ వేయడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఎల్లారెడ్డి మండల కేంద్రంలో జరిగింది. విజ్ఞాన్, శ్రీ చైతన్య పాఠశాల్లో చదువుతున్న బొప్పాపూర్, గొల్లపల్లి కి చెందిన 9 మంది విద్యార్థులను ఓ ఆటో డ్రైవర్ తన ఆటోలో ఎక్కించుకొని బయలు దేరాడు. ఎల్లారెడ్డిపేట శివారులోని గాయత్రి డిగ్రీ కళాశాల సమీపానికి చేరుకోగానే ఆకస్మాత్తుగా కుక్క అడ్డుగా వచ్చింది. దీంతో కంగు తిన్న ఆటో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో ఆటో బోల్తా పడింది. ఇందులో అర్షద్ అనే విద్యార్థికి తీవ్ర గాయ్యాలయ్యాయి మిగతా విద్యార్థులు వైభవ్, నందిని, శరణ్య, వాజీద్, కుశల్, రాజేశ్వర్, కైఫ్ స్వల్ప గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం మండల కేంద్రం లోని అశ్విని హాస్పిటల్‌కు తరలించారు. ఆటో బోల్తా పడి కాలు విరిగి అశ్విని హాస్పిటల్ లో చేరిన విద్యార్థిని డి ఎం హెచ్ ఓ డాక్టర్ రజిత, మండల వైద్యాధికారి డాక్టర్ సరియా అంజుమ్ పరామర్శించి హాస్పిటల్ సిబ్బందికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

# ఢిల్లీకి చేరుకున్న కాంగ్రెస్ నేతలు



**అంబర్ పేట (ప్రశ్న న్యూస్)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన కాంగ్రెస్ పోరుబాట ధర్నా కార్యక్రమానికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శులు నాగభూషణం, ఆడమ్ రాజ్, డాక్టర్ రవి, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణగౌడ్, లక్ పతి యాదగిరి గౌడ్, సంతోష్ కుమార్ గుప్తా,, రామ్మోహన్, శ్రీకాంత్, సతీష్ తదితరులు మహేష్ కుమార్ గౌడ్ ను పుష్పగుచ్చలతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీలపై చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# బాధిత మహిళలు,బాలికలు నిర్భయంగా పోలీస్ ఠాణా,షీ టీమ్ లను ఆశ్రయించాలి

**- వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ : అంజయ్య**

**- మహిళ పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన వ్యక్తి రిమాండ్‌కి తరలింపు**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ రూరల్ మండలం,వట్టెంల గ్రామానికి చెందిన హుస్సేన్ అనే వ్యక్తి ఒక మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, ఆమెను వీడియో తీయడానికి ప్రయత్నించడం వంటి ఘటనపై సదరు మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,రిమాండ్ కు తరలించడం జరిగిందని వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై అంజయ్య మాట్లాడుతూ, "మహిళలపై అసభ్యకరంగా వ్యవహరించే,శారీరకంగా లేదా మానసికంగా హింసించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.బాధితమహిళలు,బాలికలు మౌనంగా భరించకుండా ధైర్యంగా ముందుకు వచ్చి సమీప పోలీస్ స్టేషన్ లేదా జిల్లా షీ టీమ్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాలలు నడిపితే తగిన చర్యలు తప్పవు : జిల్లా విద్యాధికారి రాము

**- బడుగు బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులను మోసగిస్తున్న అనుమతి లేని పాఠశాలల యాజమాన్యం**



**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** జగిత్యాలలోని నూర్ మజీద్ పక్కన అనుమతులు లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను జగిత్యాల అర్బన్ అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ వారి సిబ్బందితో కలిసి వచ్చి సీజ్ చేసి పిల్లలను పంపించిన విషయం తెలిసిందే. ఈ చర్యతో యావత్ విద్యార్థుల తల్లితండ్రులకు కనువిప్పు కలిగిస్తుందని అట్లాగే శ్రీ చైతన్య యాజమాన్యానికి చెంప పెట్టు అని భవిష్యత్ లో పేద విద్యార్థుల తల్లిదండ్రులను మోసపోకుండా ఎలాంటి అనుమతులు ఇవ్వద్దు, ఎందుకనగా విద్యార్థులకు సరిపడ గదులు గ్రౌండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేదు, లిఫ్ట్ పని చేయడం లేదు, ఆటస్థలం లేదు,ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నాయి. బరువెక్కిన బ్యాగులతో విద్యార్థులు 4 ఫ్లోరులు పైకి ఎక్కాలంటే చాలా కష్టం. తల్లితండ్రుల కమిటీలు ఉండాలన్న నిబంధన ఉన్నపటికీ ఇవేవీ పట్టించుకోకుండా బేషరతుగా ఎటువంటి అనుమతులు లేకుండా పేద విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని తెలిపారు.ఎడ్యుకేషన్ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ అనుమతి లేకుండా పాఠశాలలు నడిపితే తగిన చర్యలు తీసుకుంటాం అని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాముతెలిపారు.

# మంథనిలో ఎర్రజెండా పోరాట నాయకుడు బూడిద గణేష్



**- పేద ప్రజలకు అండగా గణేష్ - నిరంతరం ప్రజా సమస్యల కొరకే ఆయన పోరాటం**

**- ప్రజ సమస్య ఎంత పెద్దదైన ముందుండేది ఆయనే - విద్యార్థి దశ నుండి మొదలైన పోరాటం**

**- కార్మిక, కర్షక, రైతు సంఘాల సమస్యల కొరకే పోరాటం - ప్రజలకు సమస్య వస్తే గుర్తుక వచ్చేది ఎర్ర జెండా**

**- సొంత ప్రయోజనాల కోరకు ఆరాటం కాదు - ప్రజా సమస్య ల కోరకు ఈయన పోరాటం**

**మంథని ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** ఎక్కడ ప్రజలకు సమస్య వచ్చిన ముందు గుర్తుకొచ్చేది ఎర్రజెండా పార్టీ.ఎంత పెద్ద సమస్య అయినాప్రజా సమస్యల పరిష్కారం దిశగా ఎర్రజెండా పని చేస్తుందనీ తెలుసు.అదే ఇక్కడ మంథని నియోజకవర్గంలో మాత్రం ఎర్ర జెండా పార్టీ ప్రజా సమస్యల కొరకు నిరంతరం పోరాటం చేస్తూ వస్తుంది. అందులో మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన నీరు పేద కుటుంబంలో పుణ్య దంపతులైన బూడిద మధునయ్య ,చంద్రమ్మలకు మొదటి సంతానం జన్మించిన బూడిద గణేష్ .. ఈయన చిన్నప్పటి నుండి సోషలిస్ట్ భావలను పుణికి పుచ్చుకొని.. ఉద్యమాల గడ్డ కరీంనగర్ జిల్లా నుండి విద్యార్థి దశ నుండి మొదలైన బూడిద గణేష్ పోరాటం.అప్పుడు కరీంనగర్ లోని ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ నుండి విద్యారంగ సమస్య కోరకు అలుపెరుగని పోరాటం చేసి సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం శ్రమించి.గత 15 సం.ల పైగా మంథని నియోజకవర్గం కేంద్రంలో కార్మిక, కర్షక, రైతుల సమస్యల కొరకు అలుపెరుగని పోరాటం చేస్తున్నాడు.మంథనిలో ఎర్రజెండా పార్టీ నుండి బూడిద గణేష్ నిరంతరం పోరాటం చేస్తున్నాడు.ప్రజా సమస్యల కొరకే ఆయన పోరాటం చేస్తూ... పరిష్కారం కొరకు శ్రమిస్తూ వస్తున్నాడు.ప్రజా సమస్య ఎంత పెద్దదైన ప్రజలకు ముందు గుర్తుకు వచ్చేది గణేష్.ఎస్ఎఫ్ ఐ విద్యార్థి దశ నుండి ఈయన పోరాటం మొదలైంది. నేడు కార్మిక, కర్షక, రైతు సంఘాల సమస్యల కొరకే పోరాటం చేస్తున్నాడు.ప్రజలకు సమస్య వస్తే గుర్తుక వచ్చేది ఎర్ర జెండా పార్టీ గణేష్ . ఈయన సొంత ప్రయోజనాల కోరకు ఆరాటం పడకుండా కేవలం ప్రజా సమస్య ల కోరకు ఈయన పోరాటం చేస్తుండడం ప్రజలందరికీ తెలుసు.ఉన్నత చదువులు చదువుకున్న కూడా ఆర్థికంగా పేదరకం అడ్డుగా వచ్చిన ఎర్ర జెండాను నమ్ముకొని విద్యారంగ సమస్యల కోరకు పోరాటం చేశాడు.అప్పటి నుండి ఇప్పటి వరకు పార్టీ లు మారకుండా నమ్ముకున్న పార్టీ పేద ప్రజల సమస్యలను పరిష్కారించే పార్టీ ఎర్ర జెండా అని ఒక పార్టీలోనే ఉంటూ... ప్రజ సమస్యల కోరకు పోరాటం చేస్తూ వస్తున్నాడు.పేద ప్రజలకు కోరకు మాత్రం ఆయన పోరాటం ఆపలేదు .సమస్య ఏక్కడుంటే అక్కడ గణేష్ ముందుండి పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేస్తున్నాడు.పార్టీ ఈయన చేస్తున్న సేవలను గుర్తుకు వస్తుంది.ఈయన ఒక వైపు పార్టీ కొరకు ప్రజలకు సేవ చేస్తూ వస్తున్నాడు.మంథని నియోజకవర్గంలో నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం కొరకు పాటు పడుతూ... వస్తున్నాడు. ఇలాంటి విప్లవ భావాలు కలిగిన వ్యక్తులు ప్రజల మధ్య అరుదుగా కనిపిస్తారు నేటి సమాజంలోకి స్వార్ధ రాజకీయాలతోటి అందలమెక్కుతున్న నాయకుల గుండెల్లో గునుపము లాగా తయారయ్యి ప్రజల సమస్యల పట్ల అంకితభావంతో పనిచేసే వ్యక్తి ఎవరంటే ఈ అనే ప్రజలకు గుర్తుకు వస్తాడు

# రాజేంద్రనగర్‌లో అట్టహాసంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

**- ఆరు గ్యారంటీల అమలు నెరవేర్చడంలో సఫలీకృతం**

**- అందరికీ సంక్షేమ ఫ లాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది**

**- రేషన్ కార్డు గుర్తింపు అయితే ఆరోగ్యశ్రీ సంక్షేమ పథకాలకు ఆధారం**

**- రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఐటి, పురపాలక శాఖ మంత్రి - దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**- అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందరికీ అందుతాయి -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీల పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం సఫలీకృతమైందని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో మంగళవారం మెట్రో కన్వెన్షన్ లో రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్, గండిపేట, రాజేంద్రనగర్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ పట్న మహేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఆర్డీవో వెంకటరెడ్డి, తాసిల్దారులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ పది ఏళ్లుగా కొత్త రేషన్ కార్డులు కావాలని ఎదురు చూస్తున్న ప్రజలకు ఈరోజు రేషన్ కార్డులు అందించడంలో ఒక పండుగ వాతావరణ%శీ% నెలకొందని మంత్రి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని పురపాలక శాఖ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని,చేతల ప్రభుత్వ%శీ% అని,పేద ప్రజల ప్రభుత్వ%శీ% అని ఆయన అన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో మీ సేవలు, మండల రెవెన్యూ ఆఫీసులు, రేషన్ కార్డుల విషయంలో అధికారుల ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా కూడా రేషన్ కార్డు అందలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమైందన్నారు. రాష్ట్ర ప్రజలకు మరెన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. పార్టీలకతీతంగా టిఆర్ఎస్, భాజపా అనే తేడా లేకుండా సంక్షేమ ఫలాలు అందరికీ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ కార్డు ఉండడం సమాజంలో ఓ గుర్తింపని అదేవిధంగా ఆరోగ్యశ్రీ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాన ఆధారమని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఇప్పటివరకు 8614 కార్డులకు అప్రూవల్ వచ్చిందని ప్రస్తుతం 537 కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. రేషన్ కార్డు లేని వారికి కొత్తగా కార్డులు మంజూరు చేసి నిత్యవసర సరుకులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు, లబ్ధిదారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రాజ్యాధికారమే ఏకైక లక్ష్యంగా ముందుకు

**- ఎన్నికలతో మున్నూరు కాపుల ప్రతిష్ట తారాస్థాయికి**

**- సామాజిక న్యాయం దక్కాలంటే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**- తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పటం పురుషోత్తమ రావు**

**- అపెక్స్ కమిటీ సభ్యులు మీసాల చంద్రయ్య, రౌతు కనకయ్య.**

**- బుక్క వేణుగోపాల్ ఫామ్ హౌస్ లో మున్నూరుకాపు తొలి కార్యవర్గ సమావేశం**



**రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్)** మున్నూరు కాపులందరూ ఐక్యతతో ముందుకు పోతేనే రాజ్యాధికారం సాధ్యమైటుందని అదే సాధ్యమని మున్నూరు కాపు కార్యవర్గ సమావేశంలో పలువురు ముక్తకంఠంతో సూచించారు. ఐక్యత లేమి తోనే చట్టసభలలో ప్రాతినిధ్యం లేకుండా పోతుందని సమావేశంలో పలువురు అభిప్రాయపడ్డారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ అధ్యక్షతన శంషాబాద్ లోని బుక్క వేణుగోపాల్ ఫామ్ హౌస్ లో సంఘం తొలి కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. అపెక్స్ కమిటీ సభ్యులు మీసాల చంద్రయ్య, రౌతు కనకయ్య సంఘం రాష్ట్ర నాయకులు, తెలంగాణ నలుమూలల నుంచి ఈ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే మున్నూరు కాపు సంఘానికి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగటం అద్భుతమని మిగతా కుల సంఘాలు ఈ ఎన్నికల ఘట్టాన్ని ఆదర్శంగా తీసుకొని వాళ్ల కార్యవర్గాలకు ఎన్నికలు నిర్వహించాలని చూస్తున్నారనీ అన్నారు. ఎన్నికలు జరపటం ఒక ఎత్తైతే, ఎన్నికల అనంతరం నియోజకవర్గం కో-ఆర్డినేటర్లకు చందానగర్ లో శిక్షణ తరగతులు రాష్ట్ర చరిత్రలోనే మొదటి సారి అని అన్నారు. మున్నూరు కాపు సంఘానికి చిల్లి గవ్వ లేకుండానే కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తున్నామని, ఇటీవల వేములవాడలో 400 కార్లతో ర్యాలీగా వెళ్లి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి మున్నూరు కాపుల ప్రతిష్టను తారాస్థాయికి చేరేలా చేశామని పుటం పురుషోత్తమ రావు అన్నారు. అపెక్స్ కమిటీ సభ్యులు రౌతు కనకయ్య మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘానికి ఎన్నికలు నిర్వహించడం మంచి సంప్రదాయమని, శిక్షణ తరగతులు మిగతా కులాలకు ప్రేరణగా నిలిచాయని, చలో వేములవాడ పై పెద్ద చర్చ జరిగిందని అన్నారు. అపెక్స్ కమిటీ సభ్యులు,మీసాల చంద్రయ్య మాట్లాడుతూ అపెక్స్ కమిటీ నిర్దేశకత్వంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం పేరుతో ఒకే కులం ఒకే సంఘంగా ఉండాలని కొండా దేవయ్యను మూడు సంవత్సరాల క్రితం అధ్యక్షునిగా నియమిస్తే ఆయన ఒంటెద్దు పోకడలతో విసిగిపోయామని అయినప్పటికీ ఆయన పదవీకాలం మొత్తం భరించామని అపెక్స్ కమిటీ హెచ్చరించిన దేవయ్య మారలేదని అయినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఓపిగ్గా వ్యవహరించామని అన్నారు. అప్పుడు కొండా దేవయ్య ఏకగ్రీవ ఎన్నికకు ప్రస్తుత అధ్యక్షుడు పుటం పురుషోత్తమరావు కూడా సహకరించారని అన్నారు. అపెక్స్ కమిటీ రూపొందించిన బయల ప్రకారమే జూలై 29న ఎన్నికలు నిర్వహించామని అపెక్స్ కమిటీ బాధ్యతను సక్రమంగా నిర్వహించి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిపి, నూతన కార్యవర్గానికి వేములవాడలో ప్రమాణ స్వీకారం నిర్వహించి కోఆర్డినేటర్లకు శిక్షణ తరగతులు ఇచ్చి శంషాబాద్ లో తొలి కార్యవర్గ సమావేశాన్ని కూడా జరిపామని మీసాల చంద్రయ్య వివరించారు. ఉమెన్స్ విభాగం ప్రెసిడెంట్ బండి పద్మ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు దూర ప్రాంతాన్నించి వచ్చే మహిళలకు ఉమెన్స్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని ఇచ్చిన హామీని నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. యువత విభాగం అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు మాట్లాడారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య స్వాగత పలుకులతో ప్రారంభమైన కార్యక్రమంలో ఇకముందు ఎలాంటి నిర్ణయాలు తీసుకున్న కార్యవర్గ ఆమోదంతోనే ఉండాలని, సంఘ రాష్ట్ర కార్యకలాపాలకు ఒక నిధిని ఏర్పాటు చేయాలని సంఘ కార్యక్రమాలను కార్యకలాపాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి కుల బంధువులను చైతన్య పరచాలని అతి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మున్నూరు కాపులు అత్యధిక సంఖ్యలో ప్రజా ప్రతినిధులుగా గెలుపొందేలాగా చైతన్య పరచాలని, ప్రతి నియోజకవర్గ నుంచి వందమంది సభ్యులు చొప్పున తొలి విడతగా పదివేల సభ్యత్వాన్ని పూర్తి చేయాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశానికి నూతన కార్యవర్గంతో పాటు వివిధ జిల్లా అధ్యక్షులు, అపెక్స్ కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల బంద్ పై తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆందోళన

**- విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు ఆడొద్దు**

**- ప్రైవేట్ పాఠశాలల బంద్‌ను వెంటనే ఉపసంహరించుకోండి**

**- ట్రస్మా కు తెలంగాణ సంక్షేమ సంఘం**

**జిల్లాధ్యక్షులు : బత్తుల మహేందర్ యాదవ్ విజ్ఞప్తి**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** విద్యార్థుల భవిష్యత్తు నాశనం కాకుండా చూడాలని, వారి చదువులపై ప్రభావం చూపే విధంగా ప్రైవేట్ పాఠశాలలు బంద్‌లు చేపట్టరాదని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్ మంగళవారం స్పష్టం చేశారు.సోమవారం రోజున ట్రస్మా సంఘం పిలుపునిచ్చిన బంద్‌పై ఆయన స్పందిస్తూ, "ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉన్నా, అది విద్యార్థులపై భారం కాకూడదు" అని అన్నారు. పాఠశాలలను తక్షణమే పునఃప్రారంభించాలని ట్రస్మా ను కోరారు.అలాగే ప్రభుత్వ అనుమతి లేని పాఠశాలలను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులను అయోమయంలో పడవేయవద్దని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు సూచించారు.వారి వెంట ఉపాధ్యక్షులు ఈర్లపల్లి హరీష్,వేములవాడ నియోజకవర్గ యువజన అధ్యక్షులు మొగిలి కరుణాకర్, మండల అధ్యక్షులు పార్వతి మహేష్, పట్టణ యువజన అధ్యక్షులు బండారి గవాస్కర్,తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



# కష్టాల కడలిలో కన్నీళ్లు

- **“60”ఏళ్లల్లో కష్టం,”5”నెలల జీతం రాకపాయే**
- **జంటనగరాల్లో ఉన్న వ్యవసాయ మార్కెట్లల్లో (బోయిన్పల్లి,గుడ్డిమల్కపూర్,**
- **ఫ్రూట్ మార్కెట్)పొరుగు సేవలు అందించే వారి బాధలు వర్ణనాతీతం**
- **భర్తలేక,కొడుకులేక,వయస్సు మీదపడ్డా “60”లో పని చేస్తున్న పైసలు ఇస్తలే**
- **ఐదు నెలల నుంచి జీతాలేవ్ అయినోడు,కానోడు దగ్గర చెయ్యి బదులు చేస్తున్నం,**
- **మార్కెట్లనేమో శావకొడుతున్నారు సార్లు**
- **మార్చ్,ఏప్రిల్,మే నెలలకు చెందిన బిల్లులు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో పెండింగ్**
- **పది శాతం ఇస్తే బిల్లు క్లియర్, లేకపోతే నెలలు తరపడి ఎదురు చూడాల్సిందే.?**



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖల్లో పొరుగు సేవలు కోసం టెండర్ల ద్వారా సొంతం చేసుకున్న కాంట్రాక్టును ప్రస్తుత సమయంలో రన్ చేయాలంటే అంతా ఆషామాషీ వ్యవహారం కాదని చెప్పకనే చెబుతున్నాయి కాంట్రాక్టర్ల ఆవేదన. ఈ నేపథ్యంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ పరిధిలో ఉన్న జంటనగరాల్లో మార్కెట్ యార్డుల్లో సేవలు అందిస్తున్న కార్మికుల బాధలు వర్ణనాతీతం. హైద్రబాద్ నగరంలో పేరు మోసిన గుడ్డి మల్కపూర్ మార్కెట్లో గత రెండు నెలలుగా బిల్లులు రాక కార్మికులకు జీతాలు లేక నానారకాలుగా నరకయాతన అనుభవిస్తున్నారు కాంట్రాక్టర్లు. మరో విషయం ఏమిటంటే ఫ్రూట్ మార్కెట్ లో ఇదే తంతు, నేనేమైనా తక్కువ చిన్ననా అన్నట్లు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో పరిస్థితి మరి దారుణంగా ఉంది. గత మార్చ్,ఏప్రిల్,మే నెలలకు చెందిన బిల్లులు రాకపోవడంతో సదరు కాంట్రాక్టర్ వడ్డిలకు మరి తెచ్చి కార్మికులకు సర్దుకున్నాడు. అప్పు కాస్త మూడింతలు పెరిగి స్థాయికి మించిన భారం పెంచుతుంది. మరో విషయం ఏమిటంటే అభం శుభం తెలియని కార్మికులు జీతాలు లేక కన్పించినప్పుడల్లా మా పైకం ఎప్పుడిస్తారు సార్ అంటూ నిలదీస్తుంటే రేపోమాపో వస్తాయి అంటూ కాలం నెట్టుకుంటూ వస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సదరు కాంట్రాక్టర్లు. బోయిన్ పల్లి ఏఎంసీలో కార్మికుల ఆవేదన.. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో గత కొన్నేళ్లుగా పొరుగు సేవలు అందిస్తున్న మహిళామణులు. బోయిన్ పల్లి మార్కెట్ లో చెత్త చెదారం తో పాటు రోడ్లు శుభం చేసే పనులు చేసే వారి సంఖ్య సుమారు ఏడుగురు. వీరికి గత కాంట్రాక్టర్”ధర్మారెడ్డి” మూడు నెలల జీతం ఎగొట్టాడాని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పుడైతే ఏకంగా ఐదు నెలల జీతం లేక కుటుంబంలో కలతలు రేగి గొడవలకు దారి తీస్తుంది. పెద్ద సార్లు మాపైన దయతో బిల్లులు ఇస్తే మా కాడికి పైసలు వస్తాయని, లేకపోతే కిరాయి ఇండ్లల్ల పిల్లల బాధలు భరించలేక పోతున్నట్టు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. జయమ్మ స్వీపర్:జయమ్మ బోయిన్ పల్లి మార్కెట్ లో గత ఐదు సంవత్సరాలుగా కార్మికురాలుగా పని చేస్తుంది. ఈమెకు గౌరవ వేతనం ప్రతి నెల “12”వేల రూపాయలు. గత ఐదు నెలలుగా జీత బత్తాయి లేక ఎం చేస్తున్నావు అంటూ కన్న కొడుకు ఇంట్లో నుంచి బయటకు పంపెశాడు. దీంతో ఆ మహిళ తలదాచుకోవడానికి కన్న కూతురు ఇంటికి చేరి మార్కెట్లో విధులు నిర్వహిస్తున్న ఇప్పటి వరకు జీతం రాలేదని ఆవేదన పడుతుంది. కనకమ్మ: మార్కెట్లో గత ఆరు సంవత్సరాలుగా పొరుగు సేవలు అందిస్తున్న కనకమ్మకి గత ఐదు నెలలుగా జీతాలు రాకపోవడంతో మనస్థాపానికి గుర్రై,ఇంటి వద్దనే ఉంటున్నట్లు సదరు మహిళ తెలిపారు. కేతమ్మ: డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో గత నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్న కేతమ్మ. ఆమె వయస్సు 55 సంవత్సరాలు. తన కొడుకు గత ఏడాది హోలీ సంబరాల్లో కలుషితమైన రంగులతో ఆటలాడడం వల్ల అవి శరీరంలో వెళ్లి “కోమా”లోకి వెళ్లిపోయాడు. ప్రస్తుతం ట్రీట్మెంట్ లో ఉన్న




కొడుకును చూసుకోలేక,ఈ వయస్సులో పని చేసినకాడా జీతం రాక కన్నీటిపర్యంతమయ్యారు. లక్ష్మి: మార్కెట్లో గత మూడేళ్లుగా పని చేస్తున్న, నాకు ఓ కొడుకు ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు. నా వయస్సు 58 ఏండ్లు. అయిన కూడా వెనుకాడకుండా నా కుటుంబం కోసం ఉదయే 11:00 గంటల నుంచి రాత్రి 7:30 వరకు విధులు నిర్వహిస్తున్న కూడా ఐదు నెలల నుంచి గౌరవ వేతనం రాకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాను. తాను ఎదుర్కొంటున్న ఈ సమస్య పగోళ్లకు కూడా రాకుడదని భగవంతుని కోరుకుంటున్నాను. రాణి:నా పేరు రాణి నేను గత మూడున్నర ఏళ్లుగా బోయిన్ పల్లిగా మార్కెట్లో సఫాయి వాలా పని చేస్తున్నట్లు రాణి పేర్కొన్నారు. ఆమె వయస్సు 70 సంవత్సరాలు,కన్న కూతురు,అల్లుడు మరణించిన తరువాత నుంచి ఇద్దరు పిల్లల బాధ్యత నా పైనే ఉందన్నారు. గత ఐదు నెలలుగా జీతభత్యాలు రాక అర్ధకాలితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆ వయోవృద్ధురాలు ఆవేదనను వ్యక్తం చేశారు.

# పిర్యాదుకు పరిష్కారం చూపని కమిషనర్ భాస్కర్ రెడ్డి

- **ఫిర్యాదు చేసి పది రోజులు దాటిన పరిష్కారం చూపడంలో విఫలమైన మున్సిపల్ యంత్రాంగం**
- **ప్రభుత్వ పెద్దలు అధికారుల పనితీరుకు హెచ్చరికలు జారీ చేసిన మార్పు లేదని ఈ ఫిర్యాదు చూస్తేనే అర్థమవుతుంది**
- **నాగారం మున్సిపల్ కార్యాలయం పరిధిలో ఫిర్యాదులు ఎక్కువ పరిష్కారాలు తక్కువ**





**నాగారం(ప్రశ్న న్యూస్)** నాగారం మున్సిపల్ పరిధిలోని సెయింట్ మేరీ స్కూల్ పక్కనగల రోడ్డులో రోడ్డును ఆక్రమించి కారు పార్కింగ్ చేస్తున్న ఇంటి యజమానుదారుల పై పిర్యాదు చేసిన పట్టించుకోని కమిషనర్ భాస్కర్ రెడ్డి అని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాగారం నుంచి కీసరకు వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న శివాలయం పక్కన రోడ్డులో సేంట్ మేరీ స్కూల్ గేట్ – 2 అనుకోని వున్నా శివాలయం ప్రక్కన ఉన్నటువంటి ప్రధాన రహదారిలో రోడ్డుకు ఆనుకొని ఉన్న ఇంటి యజమానులు అక్రమంగా రోడ్డును ఆక్రమించింది కాక రోడ్డుపై షెడ్డు వేసి కార్ పార్కింగ్ చేసి కారు ప్రక్కన రాళ్లు పెట్టి వచ్చిపోయే వేలది వాహనాలకు ఇబ్బందికరంగా చేస్తూన్న ఈ అక్రమ షెడ్డు తొలగించి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వాహనదారులు వేడుకుంటున్నారని పిర్యాదు దారుడు తెలిపారు. ఆ రోడ్డు చాలా చిన్నదిగా ఉండడం వలన ఒక వాహనం వెళ్లి ఒక వాహనం రావడానికి వెసులుబాటు లేకపోవడం వలన ఇలాంటి అక్రమ నిర్మాణాలు తొలగించి స్కూల్ కు వెళ్లే చిన్న చిన్న పిల్లలకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆ బాధ్యత స్థానిక మున్సిపల్ అధికారులదేనని ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేదని మీడియా ముఖంగా తెలిపారు. రోడ్లపై వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది కలిగించే ఇంటి యజమానులపై కఠిన చర్యలు తీసుకొని వాహనాలకు ఇబ్బంది లేకుండా స్థానిక మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని ఫిర్యాదు దారుడు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపానని ఆయన అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఇచ్చిన ఫిర్యాదులకు పరిష్కారాలు చూపడం లేదని కమిషనర్ భాస్కర్ రెడ్డి పై మండిపడ్డ ఫిర్యాదుదారుడు. ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సాధించాలని మున్సిపల్ కు వచ్చిన ఫిర్యాదులకు పరిష్కారాలు చూపడంలో నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని ఇలాంటి అధికారులతోటి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఇలాంటి అధికారులపై తగిన చర్యలు తీసుకొని ఫిర్యాదు దారులకు తగిన న్యాయం చేయాలని ఫిర్యాదు దారుడు ప్రభుత్వంను కోరారు.


## మీసేవ సెంటర్ల పరీక్ష ప్రశ్నాపత్రం లీక్

**- అభ్యర్థుల అనుమానంతో కలెక్టరేట్లో బాధితులు ఫిర్యాదు**









**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లాలో నిర్వహించిన మీసేవ సెంటర్ల పరీక్ష పత్రం లీక్ అయిందంటూ పలువురు అభ్యర్థులు అనుమానం వ్యక్తం చేస్తు జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో బాధితులు ఫిర్యాదు చేశారు. 2025 జూన్ 30న జిల్లాలోని 7 మీ సేవా కేంద్రాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు అర్హత పరీక్షలు నిర్వహించగా, దాదాపు 226 మంది నిరుద్యోగులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. అందులో జగిత్యాల అర్బన్ మీ సేవా సెంటర్ కోసం పరీక్షకు హాజరైన ఓ అభ్యర్థి కేవలం పది నిమిషాల్లో పరీక్ష రాసి అత్యధిక మార్కులు వచ్చాయని తెలిపారు. ఫలితాలు వెల్లడైన రోజు కూడా సదరు అభ్యర్థి అందుకు సంబంధించిన సెక్షన్ ఆఫీసులో సుమారు రెండు గంటలకు పైగా కూర్చున్నాడనితెలిపారు. సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తే ఈ విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని మరోసారి పరీక్షలు నిర్వహించాల్సిందిగా కోరారు.

## జీవితంలో నేను రెండుసార్లు కంటతడి పెట్టుకున్నా

**- ఉప రాష్ట్రపతి అయినప్పటి నుంచి బీజేపీ కార్యాలయానికి వెళ్లలేదని వెల్లడి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తన జీవితంలో తాను కేవలం రెండుసార్లు కంటతడి పెట్టుకున్నానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు కంటతడి పెట్టుకున్నానని చెప్పారు. తాను తన అమ్మను చూడలేదని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. రెండోది, తనను బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలిచి ఉప రాష్ట్రపతిని చేసినప్పుడు కంటతడి పెట్టుకున్నానని చెప్పారు. తనకు రాజకీయాల నుంచి వైదొలగడం ఇష్టం లేదని ఆయన తెలిపారు. ఉప రాష్ట్రపతి అయినప్పటి నుంచి తాను ఇప్పటి వరకు బీజేపీ కార్యాలయానికి వెళ్లలేదని వెంకయ్యనాయుడు తెలిపారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్ అయిన తర్వాత యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని చెప్పారు. సీనియర్ సంపాదకులు ఇనగంటి వెంకట్రావు రాసిన ‘విలీనం–విభజన–మన ముఖ్యమంత్రులు’ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి వెంకయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ పుస్తకాన్ని నేటి యువత తప్పనిసరిగా చదవాలని ఆయన సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పాలన, వారి గురించి అన్ని వివరాలు తెలుస్తాయని చెప్పారు. వ్యూస్ కోసం మనం న్యూస్ రాయకూడదని అన్నారు. మన అభిప్రాయాలను పంచుకోవడానికి కాలమ్స్ ఉన్నాయని చెప్పారు. భాష విషయంలో నాయకులు చాలా హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు. పాత్రికేయంలో కూడా భాష చాలా ముఖ్యమని చెప్పారు.

## రూ.17 వేల కోట్ల లోన్ ఫ్రాడ్ కేసు

**- అనిల్ అంబానీపై ఈడీ ప్రశ్నల వర్షం**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ గ్రూప్ (ఆర్ఏఏజీఏ) ఛైర్మన్ అనిల్ అంబానీ మంగళవారం ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట విచారణకు హాజరయ్యారు. రూ. 17 వేల కోట్ల బ్యాంకు రుణాల మళ్లింపు, మనీలాండరింగ్ ఆరోపణలకు సంబంధించిన కేసులో అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించారు. “తీసుకున్న రుణాలను డొల్ల కంపెనీలకు మళ్లించారా?”, “నిధులు ఏవైనా రాజకీయ పార్టీలకు చేరాయా?”, “అధికారులకు లంచాలు ఇచ్చారా?” వంటి కీలక ప్రశ్నలను ఈడీ అధికారులు సంధించినట్టు సమాచారం. గత దశాబ్ద కాలంగా అనిల్ అంబానీ తన గ్రూప్ కంపెనీలు తీసుకున్న రుణాలను వాటి అసలు ప్రయోజనాలకు కాకుండా ఉద్దేశపూర్వకంగా పక్కదారి పట్టించారనే ఆరోపణలపై ఈడీ దృష్టి సారించింది. ఈ కేసులో రిలయన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ కమ్యూనికేషన్స్ వంటి పలు కంపెనీలు ఉన్నాయి. ముఖ్యంగా 2017 నుంచి 2019 మధ్య యెస్ బ్యాంక్ నుంచి తీసుకున్న సుమారు రూ. 3,000 కోట్ల రుణాల మళ్లింపు ఒక అంశం కాగా, రిలయన్స్ కమ్యూనికేషన్స్కు సంబంధించిన రూ. 14,000 కోట్లకు పైగా భారీ మోసం మరో కీలక అంశంగా ఉంది.

ఈ కేసు దర్యాప్తులో భాగంగా గత వారం ఈడీ అధికారులు ముంబై, ఢిల్లీలోని అనిల్ అంబానీకి సంబంధించిన పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో పెద్ద ఎత్తున పత్రాలు, హార్డ్ డ్రైవ్లు, ఇతర డిజిటల్ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. యెస్ బ్యాంక్ రుణ మోసం కేసులో మనీలాండరింగ్ కోణంలో మొదలైన ఈ దర్యాప్తు, ఇప్పుడు మరింత విస్తృతంగా మారింది. బ్యాంకు నిధులను డొల్ల కంపెనీల ద్వారా మళ్లించి, రిలయన్స్ గ్రూప్ సంస్థలు దుర్వినియోగం చేశాయా అనే దానిపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది. ఇదే సమయంలో, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) కూడా అనిల్ అంబానీ గ్రూపులోని ఇతర కంపెనీలపై తనదైన శైలిలో విచారణ ప్రారంభించినట్లు తెలుస్తోంది. కాగా, అనిల్ అంబానీ విచారణను అధికారులు కెమెరాల్లో రికార్డ్ చేస్తున్నారని, విచారణ సమయంలో న్యాయవాదిని అనుమతించలేదని నివేదికలు చెబుతున్నాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588